# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 11 సెప్టెంబర్ 2022


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి - ఇరువురికి గాయాలు



ప్రమాదంలో నుజ్జునుజ్జైన ఆటో, మృతి చెందిన సోమయ్య,

**రామాపురం, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి మండల కేంద్రంలోని సరస్వతి పల్లె క్రాస్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమయ్య (63) మృతి చెందగా చంద్రయ్య, మల్లికార్జున నాయుడు తీవ్ర గాయాల పాలైనట్లు ఎస్ఐ జయరాములు తెలిపారు. వివరాలు లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గొల్లపల్లికి చెందిన సోమయ్య, చంద్రయ్యలు తిరుపతి సమీపంలో జరిగే పశువుల సంతకు ఎపి30 వై 9447 నెంబర్ గల ఆటోలో గొర్రెలను తీసుకుపోతు మండల కేంద్రం సమీపంలోని సరస్వతిపల్లె క్రాస్ వద్దకు రాగానే రాయచోటివైపు నుండి ఎపి04 టిడబ్ల్యు 3142 నెంబర్ గల ప్రైవేటు అంబులెన్స్ కడపకు వెళ్తూ ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ఉన్న సోమయ్య మృతి చెందగా మల్లికార్జుననాయుడు చంద్రలకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనకు చేరుకొని గాయపడిన వారికి 108లో రాయచోటి ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికి తరలించారు. సోమయ్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ



**సంబేపల్లి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

జిల్లా వైద్యాధికారి కొండయ్య సంబేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి కొండయ్య శనివారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం కలిగేలా వైద్యం అందించాలని తెలియజేశారు. రోజువారి పేషెంట్ల వివరాలపై ఆరా తీశారు. వైద్యాధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆరోగ్య కేంద్రంలో కాన్పులు జరిగేలా చూడాలన్నారు. హైరిస్క్ ఉన్న గర్భవతులను గుర్తించి క్లస్టర్ ఆరోగ్య కేంద్రాలకు రెఫర్ చేయాలన్నారు. ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించారు. వర్షాలతో గ్రామీణ ప్రాంతాలలో దోమలు పెరిగాయని ముందస్తుగా క్యాంప్‌లు నిర్వహించి, జ్వర పీడితులకు రక్త పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబేపల్లి వైద్యాధికారులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, డాక్టర్ భగవద్గీత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మైలవరం జలాశయం

### - 16 గ్రామాలకు రాకపోకలు బంద్



**జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

గత కొన్ని రోజులుగా అనంతపురం జిల్లా మరియు పైతట్టు ప్రాంతాల్లో అధికంగా కురుస్తున్న వర్షాల వల్ల జమ్మలమడుగు నియోజకవర్గంలోని గండికోట ప్రాజెక్టు ఉధృతంగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో గండికోట ప్రాజెక్టు అధికారులు దిగువన ఉన్న మైలవరం జలాశయానికి వరద నీటిని అధికంగా విడుదల చేస్తున్నారు. దీంతో మైలవరం జలాశయంలోకి వరద నీరు ఎక్కువగా వచ్చి చేరింది. ఇప్పటికే మైలవరం జలాశయానకట్ట ప్రమాదకరంగా ఉండడంతో మైలవరం జలాశయ అధికారులు జలాశయానికి వచ్చిన నీటిని విడతల వారీగా దాదాపు 40 టీఎంసీలు వరకు పెన్నాదిలోకి వదిలేస్తున్నారు. పెన్నాది పరివాహక ప్రాంతాలైన వేపరాల, దొమ్మర నంద్యాల, జమ్మలమడుగు, గూడెంచెరువు, దేవగుడి, ప్రొద్దుటూరు, ఎర్రగఉంట్ల తదితర ప్రాంతాల్లో గత నాలుగు ఐదు రోజులుగా ఎడతెరపి లేకుండా పెన్నా నది పరవళ్లను తొక్కుతూ ప్రవహిస్తోంది. గత సంవత్సరం కిందట పడిన అతి భారీ వర్షాలకు జమ్మలమడుగు, ముద్దనూరు రోడ్డులోని వంతెన తెగిపోయింది. సంబంధిత అధికారులు ఇప్పటి వరకు నిర్మించుకోకపోవడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాత్కాలిక రోడ్డు మార్గం ఏర్పాటు చేశారు. కానీ ఇటీవల మైలవరం జలాశయం నుంచి విడుదల చేసిన అధిక నీటి ప్రవాహానికి తాత్కాలిక రోడ్డు మార్గాలు కొట్టుకుపోయాయి. జమ్మలమడుగు నుంచి మైలవరం మండలంలోని వేపరాలకు వెళ్లే తాత్కాలిక రోడ్డు మూర్గం, జమ్మలమడుగు నుంచి ముద్దనూరు రోడ్డులో ఉండే తాత్కాలిక రోడ్డు మార్గం కొట్టుకుపోయాయి. దాదాపు 16 గ్రామాల ప్రజలకు జమ్మలమడుగు పట్టణానికి రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయాయి. దీని వల్ల సంబంధిత గ్రామాల ప్రజలు కనీస సౌకర్యాలకు, అవసరాలకు రోజు వారి పనులకు రాలేకపోతున్నారు. ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని జమ్మలమడుగు ప్రాంత ప్రజలు, బాధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష





**కడప, కార్పొరేషన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే.. ప్రభుత్వ ధ్యేయం అని, రాష్ట్ర ప్రజల సంక్షేమమే.. రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.. అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. శనివారం నగరంలోని 44వ డివిజన్ సచివాలయం-2 పరిధిలోని కాగితాల పెంటలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ఆధ్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి.. ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారిని కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, అహ్మద్ బాషా, 44వ డివిజన్ కార్పొరేటర్ వెల్లాల హేమలత, డివిజన్ ఇంచార్జి రామకృష్ణ రెడ్డి, మున్నా, షఫీ, పలువురు నగర కార్పొరేటర్లు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ఇంటింటా సంక్షేమం

### - ప్రజలతో మమేకమైన శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి టౌన్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

జగన్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని రెండవ సచివాలయ పరిధిలోని రమీజీయా మసీదు వీధి, జెండామాను వీధి, మహబూబ్ నగర్ ప్రధాన రహదారిలలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్బంగా ఆ వీధులలో ప్రతి ఇంటా పర్యటించి ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయా లేదా అన్న విషయాలను ప్రజలతో నేరుగా చర్చించారు. సిఎం జగన్ అమలుచేస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, పెన్షన్ పెంపు, ఫీజు రియంబర్స్‌మెంట్, యువతకు ఉపాధి, వైఎస్సార్ ఆసరా, బిసి సంక్షేమం, నాయి బ్రాహ్మణులు, టైలర్లు, రజకులకు ఆర్థిక సహాయం, మత్స్యకారులకు చేయూత, చేనేత కార్మికులకు చేయూత, కాపునేస్తం వంటి కార్యక్రమాలు ఆయా లబ్దిదారులకు చెందుతున్న అంశాలను ఇంటింటా లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు చేరలేదని తమ దృష్టికి వస్తే వెంటనే స్థానిక అధికారులతో చర్చించి వెంటనే వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను తొంభైఐదు శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి వీధిలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించేలా చర్యలు చేపడుతున్నామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జెండామాను వీధి, మహబూబ్ నగర్ ప్రధాన వీధుల సిసి రోడ్లు, డ్రైనేజీలను నిర్మిస్తామని శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. అవసరమైన చోట త్రాగునీటి పైప్ లైన్లు ఏర్పాటు చేయిస్తామన్నారు. జెండామాను వీధిలో ఉన్న శిథిలావస్థకు చేరుకున్న చేతిపంపు బోరు స్థానంలో ప్రత్యామ్నాయంగా మరోచోట చేతిపంపు బోరును ఏర్పాటు చేయిస్తామన్నారు. మహబూబ్ నగర్ కాలనీలో రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. మానసిక వ్యాధితో బాధపడుచున్న ఖాదర్‌బాషా కుమారుడును శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌లు ఫయాజ్‌బాషా, ఫయాజుర్ రెహమాన్, సుగవాసి శ్యామ్, కొలిమి చాన్‌బాషా, ఫయాజ్ అహమ్మద్, ఎస్‌పిఎస్ రిజ్వాన్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, రియాజ్, గౌస్‌ఖాన్, అన్నా సలీం, అయ్యవారు రెడ్డి, అజ్మతుల్లా ఖాన్, జావీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా జిల్లాను తీర్చిదిద్దుతాం

### మన కడప పేరిట ఒక రోజు యాత్ర ప్రారంభం

### జేసి సాయికాంత వర్మ



**కడప, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

కలెక్టర్ విజయ్ రామరాజు ఆదేశాలు, సూచనలతో జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేదుకు కృషి చేస్తున్నామని .జేసి సీఎం. సాయికాంత్ వర్మ అన్నారు. జిల్లా ప్రజలకు "మన కడప " పేరుతో ప్రముఖ ప్రాంతాల సందర్శనకు ప్రత్యేక ప్యాకేజి తో ఏర్పాటు చేసిన ఎయిర్ కండిషన్ ఇంద్ర బస్సును శనివారం స్థానిక ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న హరిత హోటల్ వద్ద జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ప్రముఖ దర్శనీయ స్థలాలను సందర్శించేందుకు తక్కువ ప్యాకేజీ సౌకర్యంతో 40 సీట్లు కెపాసిటి గల ఏపిఎస్ఆర్టిసి ఎయిర్ కండిషన్ ఇంద్ర బస్ సర్వీసును ఏర్పాటు చేశామన్నారు. ప్రతి నెల ఆదివారాలతో పాటు రెండవ శనివారం కూడా ఈ పర్యటన కార్యక్రమం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఈ శనివారం ప్రారంభించిన ఈ యాత్రలో ముందుగా దేవుని కడప, పుష్పగిరి కామాక్షి సహిత వైద్యనాదేశ్వరుని దర్శనంతో పాటు పెన్నానదీ సోయగాలు, ఒంటిమిట్ట కోదండ రామస్వామి దర్శనం, సిద్దవటం కోటలోని అన్ని విశేషాలను చూసిన తరువాత తిరిగి హరిత హోటల్ వద్దకు చేరుకుంటుందన్నారు.

**యాత్రా బస్సు బయలుదేరు ప్రదేశం సమయం :**

ఈ నెల 11 న (ఆదివారం) కూడా "మన కడప " యాత్రా పేరిట ప్యాకేజీలో భాగంగా స్థానిక ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురుగా ఉన్న హరిత హోటల్ నుండి ఉదయం 7.00 గం.లకు ఎయిర్ కండిషన్ బస్సు బయలుదేరు తుందన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**టికెట్లు బుకింగ్ సమయం:**

"మన కడప" విహార యాత్రకు వెళ్లదలచిన వారు కడప టూరిజం హరితా హోటల్ నందు ఏర్పాటు చేసిన కౌంటరులో ప్రతిరోజూ ఉదయం 8.00 గం.ల నుండి రాత్రి 9.00 గం.ల వరకు యాత్రా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. టిక్కెట్టు ధర పెద్దలకు రూ.500లు, పిల్లలకు (6 నుండి 12 సంవత్సరాల లోపు) రూ. రూ.300 లుగా నిర్ణయించడమైనది. మరిన్ని వివరాలకు హరిత టూరిజం హోటల్ రిసెప్షన్ కౌంటర్ ఫోన్ నెంబర్ : 9705173800లో సంప్రదించవచ్చనీ టూరిజం ప్యాకేజీ కోసం ఫోన్ పే నెంబర్ : 9491430004 ద్వారా కూడా ఆన్ లైన్ పేమెంట్స్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, ఓఎస్‌డి రఘునాథ్, ట్రైనీ డెప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రాజు, టూరిజం అధికారి కుల్లాయి స్వామి, సమాచార శాఖ సహాయ సంచాలకులు వేణుగోపాల్ రెడ్డి, తహశీల్దార్ శివరామి రెడ్డి, ఆర్అండ్‌బి ఎస్ ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ ఈ శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ ఆసిస్టెంట్ కమీషనర్ బాలాజీ, ఆర్టీసీ డీఎం డిల్లేశ్వర రావు, టూరిజం కౌన్సిల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ట్రైనీ డెప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రాజు, టూరిజం అధికారి కుల్లాయి స్వామి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ, ఆర్టీసీ డీఎం డిల్లేశ్వర రావు, టూరిజం కౌన్సిల్ సభ్యులు టికెట్ కొని "మన కడప " యాత్రకు బయలుదేరి వెళ్లారు.

## 8 మంది ఎర్రచందనం నిందితుల అరెస్ట్

### - 19 ఎర్రచందనం దుంగలు స్వాధీనం - ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**రాయచోటి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

అన్నమయ్య జిల్లా కలికిరి మండలం సోమల రోడ్డులో గుట్టపాళెం బస్టాప్ దగ్గర 8 మంది ఎర్రచందనం నిందితులను పట్టుకొని వారి నుంచి 19 ఎర్రచందనం దుంగలను ఇన్నోవా కారు, పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఎస్పీ శనివారం విలేకరులతో మాట్లాడుతూ తమ సిబ్బంది గుట్టపాలెం బస్టాప్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా కలికిరి వైపు నుండి ఒక పల్సర్ మోటక్ బైక్, ఒక ఇన్నోవా కారు అనుమానం కలిగించే విధంగా అతివేగంగా రాగా వాటి వాటిపై ప్రయత్నం చేయగా నింధితులు పోలీసులపై దాడికి ప్రయత్నించారన్నారు. అయితే పోలీసులు చాకచక్యంగా నింధితులను పట్టుకున్నట్లు తెలిపారు. నింధితులు విజయకుమార్, రాజేంద్రన్, రమేష్ అప్పస్వామి, కొమరవెల్ రాజీ రంఘనాథ్ సేటు, మత్తు రామరాజు నటరాజ, మంజునాథ మురుగన్ సూన్య తదితరులను అరెస్టు చేసినట్లు తెలిపారు. రాయచోటి డిఎస్పీ శ్రీధర్ వాయల్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.ఎన్. సురేష్‌ల ఆధ్వర్యంలో నింధితులను చాకచక్యంగా పట్టుకున్నారు. వీరిని జిల్లా ఎస్పీ అభినంధించారు. వేరే వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న అన్ని కలిపి 44 లక్షల 43 వేల రూపాయలు ఉంటుందని ఎస్పీ చెప్పారు. అన్నమయ్య జిల్లాలో ఎ ర్రచందనం అక్రమ స్మగ్లింగ్ పాల్పడిన వారిపైన వారికి సహకరించిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. స్మగ్లర్లు ఎవరైనా గుర్తించి సమాచారం అందించిన వారి పేర్ల గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలియజేశారు.

## డంప్‌యార్డు నుంచి ఇసుక అక్రమ రవాణా..



**పెండ్లిమర్రి, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలంలోని పగడాలపల్లె గ్రామ శివార్లలో కడప జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వమే నిల్వ ఉంచిన ఇసుక యార్డు నుంచి శనివారం సెలవు దినం కావడంతో దాదాపు 10 టిప్పర్లు, రెండు జేసీబీలతో అదును చూసి తమ పని చక్కబెట్టుకుని ఇసుక అక్రమ రవాణాకు పాల్పడ్డారు. సమాచారం స్థానికులు ఉన్నతాధికారులకు చేరవేయడంతో వారు వచ్చే సరికి అక్రమ ఇసుక రవాణాదారులు జారుకున్నారు. ఈ అక్రమ ఇసుక రవాణాపై ఎస్ఈబీ అధికారులు, పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. స్పందించిన తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు ఆర్ఐ, వీఆర్వోలను పంపి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం ఆయన సంబంధిత కాంట్రాక్టరు సుబ్బారెడ్డితో మాట్లాడి అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే మీరు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడిన వారు ఎంతటివారైనా చర్యలు తప్పవని, కేసులు నమోదు చేసి జైళ్లకు పంపడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## మెసేజ్‌లతో...బురడీ...!

### - రుణం, జాబ్, గిఫ్ట్ అంటూ ఎస్ఎంఎస్‌లు - వివరాలు పొందుపరచాలంటూ లింక్‌లు

### -అమాయకులను ముంచుతున్న కేటుగాళ్ళు -నమ్మి మోసపోరాదంటూ పోలీసులు హెచ్చరికలు

**పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రతి పని షాట్‌కట్‌లో చేసుకోవడం అలవాటైంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ చేతిలోకి వచ్చి అపరిమిత ఇంటర్‌నెట్ సేవలు వినియోగంలోకి రావడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. అన్నింటికీ ఆన్‌లైన్ సేవలనపైనే ఆధారపడుతున్నారు. అనేక రకాల సేవల గురించి ఎస్ఎంఎస్‌ల రూపంలో తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటినుంచే లావాదేవీలు, బిల్లులు చెల్లిస్తున్నారు. కరోనాతో ప్రతి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇంటినుండే కంప్యూటర్, ల్యాప్‌టాప్ వంటి సౌకర్యాలతో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆన్‌లైన్‌షాపింగ్ చేసినా, ఏ వస్తువు కొనుగోలు చేసినా అందుకు సంబంధించి మెసేజ్‌లు వస్తుంటాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం మొదలు కొని వైద్యసేవల వరకు సెల్‌ఫోన్ రీచార్జ్ నుండి డేటా యూజింగ్ వరకు ప్రతి విషయాన్ని కంపెనీలు ఎస్ఎంఎస్‌ల రూపంలోనే ప్రచారం చేస్తుంటాయి. బిల్లులు సకాలంలో ఆన్‌లైన్‌లో చెల్లించడానికి ఎస్ఎంఎస్ సేవలు వినియోగించుకుంటున్నారు. ఏ సమయంలో ఏ బిల్లు చెల్లించాలి, ఎప్పటిలోగా చెల్లించాలి అనే ఫోన్‌కు మెసేజ్ ద్వారా వస్తుంటాయి. అది చూసిన వెంటనే మనలో చాలా మంది బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్ళు అమాయకులపై తమ పంజా విసురుతున్నారు. ఇటీవల సెల్‌ఫోన్‌లకు మీము బ్యాంకు అధికారులము మీ ఏటిఎం కార్డు కాలం చెల్లింది. అందులోని వెనుకవైపున ఉన్న నెంబర్ల తెలపాలని మెసెజ్ లేదా ఫోన్ ద్వారా తెలుపుతారు. మరి కొందరు ఇన్‌కంటాక్స్ చెల్లించలేదని, మరో కరెంటు బిల్లు కట్టలేదని దీనిని వెంటనే చెల్లించాలని లేదంటే అదనంగా చార్జీలు రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఎస్ఎంఎస్‌లో ఉంటుంది. దాంతోపాటు బిల్లు చెల్లించడానికి ఉపయోగించాలంటూ ఓ లింక్ వస్తుంది. సదరు వ్యక్తి లింక్ ఓపెన్ చేస్తే అందులో పేరు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, వివరాలు ఎన్‌రోల్డ్ నమోదుచేయాలని ఉంటుంది. ముందు వెనుక ఆలోచించకుండా నమోదు చేయగానే లింక్‌లో పూర్తి చేసిన వివరాల్నీ సైబర్ నేరగాళ్ళకు వెళ్ళిపోతుంది. మరుక్షణమే వారి ఖాతాలోనుంచి డబ్బుమాయం అవుతుంది. వెంటనే మెసేజ్ డబ్బు విత్‌డ్రాలు అయినట్లువస్తుంది.దీనిని చూసి ఆశ్చర్యపోవాల్సిందే తప్పా చేసేది ఏమీ ఉండదు. ఇలా ప్రతి ఫేక్ కంపెనీలనుంచి మెసేజ్‌లు రావడం అమాయకులైన ప్రజలు డబ్బులు తమ బ్యాంకు ఖాతాల్లో నుంచి డబ్బులు పోగొట్టుకొని పోలీసులకు సైతం ఫిర్యాదులు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి మేసేజ్‌లు, వాట్సాప్‌లపై భద్రంగా ఉండాలని, ఎవరు కాని వారి వ్యక్తిగత ఖాతాల నెంబర్లను తెలపరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## అధికారుల కనుసన్నల్లో హౌసింగ్ బోర్డు స్థలంలో అక్రమంగా నిర్మాణ పనులు



**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ళ మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీలో అధికారుల కనుసన్నల్లో హౌసింగ్ బోర్డు స్థలంలో అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టారు. పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పంచాయతీలోని హౌసింగ్ బోర్డు స్థలం సర్వే నెంబర్ 1008/2సి3లో ఆర్టీసిలో పని చేస్తు రిటైర్డ్ అయిన ఉద్యోగి మాబుబాషా అక్రమ కట్టడాలు నిర్మించారు. ఈ విష యం తెలుసుకున్న కడప హౌసింగ్ బోర్డు వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజు సంఘటన స్థలా నికి చేరుకొని అక్రమంగా కడుతున్న కట్టడాలను అడ్డుకున్నారు. ఈ విషయంపై గత మూడు రోజుల క్రితం కొన్ని ప్రచార మాధ్యమాలలో ప్రచారమైంది. కానీ రెవెన్యూ అధికారులు, హౌసింగ్ బోర్డు అధికారుల కనుసన్నల్లో రాత్రికి రాత్రే అక్రమ కట్టడాలను పూర్తి చేశారు. ఈ అక్రమ కట్టడాలకు విఆర్వో కూడా సహ కరించినట్లు తెలుస్తోంది. లక్షల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో దర్జా గా అక్రమంగా నిర్మాణం పనులు చేపడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం తో అంతర్యం ఏమిటని అధికారులు ముడుపులు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. లేక రాజకీయాలు అడ్డ వచ్చాయా అనే అంశంపై పలు ఆరో పణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా జిల్లా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణం పనులపై చర్యలు

## మనతోటి వారికి ఆత్మవిశ్వాసాన్ని అందిద్దాం..

### - జీవితంపై ఆశలు చిగురింపజేద్దాం- సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదు..

### - ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవంలో జిల్లా ఏఎస్పీ తుషార్ డూడి సూచన





**కడప క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత అని, సమాజంలో మన తోటి వారికి ఆత్మవిశ్వాసాన్ని అందించి జీవితంపై ఆశలు చిగురింపజేయాలని ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని జిల్లా అదనపు ఎస్పీ తుషార్ డూడి పిలుపునిచ్చారు. జిల్లా కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు శనివారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్బంగా నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మహత్యల నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య సెప్టెంబరు 10న ఆత్మహత్యల నివారణ దినోత్సవంగా ప్రకటించి ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆత్మహత్యలు ఎవరూ చేసుకోరాదని, నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అక్కడ పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కుటుంబ కలహాలు, ఇతర కారణాలతో ఏపోలీసు స్టేషన్లకు వచ్చే వారిని ఫ్యామిలీ కౌన్సెలింగ్ చేస్తున్నామన్నారు. ఎవరైనా ఒత్తిడిలో ఉంటే వారిని మానసిక వైద్య నిపుణులు, సర్వీస్ ప్రొవైడర్లతో అవగాహన కల్పించాలన్నారు. దిగులు, బాధ, ఒత్తిడి, ఆందోళనలతో తనువు చాలించాలనుకునే వారి ఆ కుటుంబం, స్నేహితులు, ప్రభుత్వం, పోలీసులు, వైద్యులు ఆదుకుందామని చైతన్య పరిచే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఏఎస్పీ జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ట్రాఫిక్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి, దిశ పోలీసుస్టేషన్ డీఎస్పీ వాసుదేవన్, కడప ప్రభుత్వ సమగ్ర వైద్య శాల ప్రిన్సిపల్ డా.శర్మ, మానసిక వైద్య నిపుణులు డా.వెంకటరాముడు, ఆర్ఐలు, నగరంలోని సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, గ్రామ, వార్డు మహిళా పోలీసులు, మెడికల్ అధికారులు, మెడికల్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలు పరిష్కరించండి : ఎమ్మెల్యే



**తంబళ్లపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని ఇట్నేని వారిపల్లెలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథ్‌రెడ్డికి స్థానిక మహిళలు పూలాభిషేకంతో స్వాగతం పలికారు. శనివారం సాయంత్రం గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే గ్రామంలోని సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. గ్రామంలోని యానాది కుటుంబానికి గత రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన బోధ ఆయిల్ మిషన్ పథకం పునరుద్దరించాలని వారు ఎమ్మెల్యే ని కోరారు. అటవీశాఖాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించి వారి జీవనో పాధికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే రాకను పురస్కరించుకొని ఆయనను ఘనంగా స్వాగతించి ఉబ్బి తబ్బిబ్బయ్యారు. ఆయన వెంట సర్పంచ్ నీలూ మైనుద్దీన్, ఎంపీపీ అనసూయ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, పద్మశాలి సంఘం రాష్ట్ర డైరెక్టర్ సురేంద్రనాథ్, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, రజిని సురేంద్ర, ఎంపీటీసీ కరీం, ఆర్‌బీకే ఛైర్మన్ రెడ్డి మల్‌రెడ్డి, హౌసింగ్ డీఈ శ్రీహరిరావు, విద్యుత్తు ఏఈ మదన్ మోహన్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ సుజాత, పీఆర్‌ఏఈ హరినాథ్, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో ప్రబలుతున్న విషజ్వరాలు

### రోగులతో కిక్కిరిస్తున్న ఆసుపత్రులు



ఆసుపత్రి ఓపి వద్ద కిక్కిరిసిన రోగులు

**మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :**

మదనపల్లెలో గత 15రోజులుగా విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇటీవల పడ్డ వర్షాలకు వాతావరణం, నీరు కలుషితం కావడం వల్ల జ్వరాలు ఎక్కువగా ప్రబలుతున్నాయి. ఏ ఆసుపత్రికి వెళ్ళినా జ్వరాల బారిన పడినవారు కిక్కిరిస్తున్నారు. పట్టణంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో సరైన చికిత్సలు అందక మెరుగైన చికిత్సల కోసం బెంగుళూరు, తిరుపతిలకు వెలుతున్నారు. పట్టణంలో పారిశుద్యం లోపించడం వల్ల దోమల బెడద కూడా ఎక్కువ అయ్యింది. దోమకాటుకు గురైన వారు ఖచ్చితంగా జ్వరాల బారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. జిల్లా ఏరియా ఆసుపత్రిలో రోజూ వందల సంఖ్యలో రోజులు చికిత్సలు తీసుకొంటున్నారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ఎక్కువగా జ్వరాలు సోకుతున్నట్లు చెబుతున్నారు. చికిత్సల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తే ఇదే అదునుగా వైద్యులు దోచుకొంటున్నారు. ఎక్కువగా పిల్లల్లో, వృద్దుల్లో జ్వరాలు వస్తున్నాయి. ఇక ఆర్ఎంపి డాక్టర్ల చేతివాటం ఎక్కువగా ఉంది. జ్వరాల బారిన పడిన వారు తొలుత ప్రథమ చికిత్సల కోసం ఆర్ఎంపి వైద్యులను ఆశ్రయిస్తున్నారు. వారు వచ్చీరాని వైద్యం చేసి రోగాలను ముదరపెడుతున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. జిల్లా వైద్యాధికారులు స్పందించి జ్వరాలు సోకిన వారికి మెరుగైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.అ దే విధంగా మున్సిపల్ అధికారులు పట్టణంలో శానిటేషన్‌ను మెరుగుపరచాలని కోరుతున్నారు.

# చేసేది సామాన్యులపై దాడులు చెప్పేది శ్రీరంగనీతులా ?

## ప్రవీణ్ వ్యవహార శైలిపై మండిపడ్డ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీ

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 10



ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సామాన్యులపై దాడులు చేస్తూ తనను గెలిపిస్తే ప్రొద్దుటూరును శాంతి యుతంగా ఉంచుతానని శ్రీరంగనీతులు చెబుతున్నాడని వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ చైర్ పర్సన్ చాంబర్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ వ్యవహార శైలిపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రవీణ్ దగ్గర పని చేస్తూ కొందరు తనకు సరిపోని వ్యక్తి దగ్గరికి వెళ్లి పనిచేస్తున్నారనే ఈర్ష ద్వేషంతో తన పై దాడి చేయడానికి టిడిపి ఆఫీస్ చుట్టూ తిరుగుతున్నాడని నెపంతో వివేకానంద నగర్ ఎస్సీ కులానికి చెందిన పెరుమాళ్ళ కిషోర్ అనే యాక్టింగ్ డ్రైవర్ పై మార్కెట్ యార్డ్ సమీపంలోని టిడిపి కార్యాలయం క్రింద బ్యాంకు ఆవరణలో తన అనుచరులతో అమానుషంగా దాడి చేయడాన్ని పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. దాడి చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న పోలీసులు బాధితులు కేకలు విని అక్కడికి వెళ్లి అతనిని కాపాడి చికిత్సకి ఆసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు అనంతరం బాధితుడు పెరుమాళ్ళ కిషోర్ తో పోలీసులు వాంగ్మూలం రికార్డు చేసి టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి మరో ముగ్గురుపై మూడవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారన్నారు. కేసు నమోదు చేసినప్పటి నుండి తెలుసుకున్న ప్రవీణ్ ఊరు విడిచి పారిపోవడం సిగ్గుచేటు అన్నారు నిజంగా తప్పు చేయకపోతే ధైర్యంగా కేసును ఎదుర్కోవాల్సింది పోయి పారిపోవడాన్ని పిరికితనానికి నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజీ వైసీపీ యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి లు పాల్గొన్నారు.

# బిజెపి, వైసిపి ప్రభుత్వాలను గద్దెదించడమే యాత్ర ప్రధాన లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 10



ప్రభాతవార్త :

కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలను గద్దె దించడమే రాహుల్ గాంధీ భారత్ ఐక్యతా యాత్ర ప్రధాన ఉద్దేశమని ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రెడ్డి తులసి రెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ ఐక్యతా యాత్రతో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు మారబోతుందని జోష్యం చెప్పారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ తలపెట్టిన ఈ యాత్ర రాష్ట్రంలో 14 నుండి 20వ తేదీ వరకు కొనసాగుతుందని, అన్ని నియోజకవర్గాల ఇంచార్జిలు పాల్గొనే విధంగా తాము ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎనిమిది సంవత్సరాల మోడీ పాలన గురించి ఆయన నిప్పులు చెరిగారు, జీడీపీ ని అంకెల గారడిగా అభివర్ణించారు, అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ రైతులకు ఎరువుల ధరలు అమాంతం ఆకాశాన్ని అంటాయని మండిపడ్డారు. ముఖ్యంగా రాబోవు ఎన్నికల్లో అటు రాష్ట్రంలోనూ ఇటు కేంద్రంలోను కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తే ఆరు సూత్రాల కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువస్తామని, విభజన చట్టం లోని అంశాలను అమలు చేసి, వ్యవసాయ రుణాల మాఫీ, గ్యాస్ బండను అయిదు వందల రూపాయలకే అందిస్తామని ఆయన తెలిపారు. గత మూడు సంవత్సరాల అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్, సంక్షోభంలో సంక్షేమం అమలు చేస్తున్న వైసీపీ పాలనను ఆయన తప్పు పట్టారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస రావు, నియోజకవర్గ ఇంచార్జి పిఎండి నజీర్ అహమ్మద్, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్య శర్మ, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు ఉదూద్ ఖాన్, ఉత్తన్న, ఓబయ్య, సైమన్, ఖాజా వల్లి, సుబ్బరాముడు, జావీద్, శామీర్ అలీ, రామాంజనేయులు, అమీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మన్నకు మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఆర్థిక సహాయం

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త



దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న తిమ్మన్నకు ఆర్థిక సహాయం అందిస్తున్న మానవత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

క్యాన్సర్ కణాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న తిమ్మన్న అలియాస్ తిరుమలకు రాజంపేట మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శనివారం 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవలే ఆపరేషన్ చేయించుకొన్న తిమ్మన్న ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఇంటికి వెళ్లి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తుంగా రమణారెడ్డి, వై.నందకిషోర్‌గౌడ్, షేక్ అబ్దుల్లా, యుపి రాయుడు, పిసిఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో ఎంపి మిథున్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

## పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతి పరిధిలోని ఎస్‌పి మినీ గురుకులం పాఠశాలలో ఎంపి మిథున్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్‌చేసి పాఠశాలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంచి పెట్టారు. ఈ సం దర్భంగా పంజం మాట్లాడుతూ ఎంపి మిథున్‌రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి జనార్దన్‌రాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 10,



ప్రభాతవార్త:

మండలంలోని అనంతపురం ఈడిగ పిల్లలు 11 రోజుల పాటు గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించి శనివారం అత్యంత వైభవంగా నిమజ్జనం నిర్వహించారు. మధ్యలో నృత్య ప్రదర్శనలు చేస్తూ యువకులు ఉత్సాహంతో రంగులు చల్లుకుంటూ, డీజే డ్యాన్సులతో వినాయకుడిని ఊరేగింపు చేసి సమీపంలోని గంగమ్మ జాతర సమీప వంకలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్‌ను అవమానించిన అధికారులను సస్పెండ్ చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:



కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ సర పంచ్ యంబడి ఓబులమ్మను అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా కన్వీనర్ చిన్నఒబి గాండ్ల ఓబయ్య, ఎపి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కామగండ్ల ఓబయ్య డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటిన నేటికి దళితులపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా దళితుల పట్ల వివక్ష చూపే అటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఈ విషయాన్ని రాష్ట్ర నాయ కత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు దళిత ప్రజా సంఘాలు సిద్ధంగా ఉన్నాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు సగిలి పెద్ద గురయ్య, సీనియర్ దళిత నాయకుడు మద్దూరు యేసయ్య, ఎపి ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, దళిత నాయకుడు ఎర్రబలి ప్రసాదరావు, నాగరాజు, పుల్లయ్య

# విఆర్ఏల నూతన కార్యవర్గం ఎంపిక

సంబేపల్లి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల విఆర్ఏల సంఘం నూతన మండలం కార్యవర్గాన్ని శనివారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సభ్యులు సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంబేపల్లి మండలం గ్రామ సేవకుల సంఘం అధ్యక్షుడిగా ఒదివీటి పెంచలయ్య ఉపాధ్యక్షుడిగా నాయుని రెడ్డెన్న కోశాధికారిగా జి. అచ్చమ్మ, మిగిలిన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ సేవలకు సమస్యలపై నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు. ఏకగ్రీవంగా ఎంపిక చేసేనందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార ్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో మూగజీవాలు మృతి

బద్వేలు రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



మండలంలోని అనంతరాజపురం (లక్ష్మీపాళెం) పంచాయతీ పరిధిలోని బోయనపల్లె గ్రామానికి చెందిన రెండు గేదెలు విద్యుద్ఘాతంతో మృతిచెందాయి. వివరాలలోకి వెళితే... కాసా రమణా రెడ్డి, కాసా రామ్మోహన్ రెడ్డిలకు చెందిన గేదెలు రోజు మాదిరిగానే మేతకు వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో వెతుకుతుండగా మృతిచెందిన మూగజీవాలను చూసి దగ్గరికి వెళ్ళి చూడగా తమవేనని ఆవేదన చెందారు. మృతిచెందిన గేదెల వల్ల లక్షా 50 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని గేదెల యజమానులు వాపోయారు. తమకు గేదెలు జీవనాధారంగా ఉండేవని, విద్యుద్ఘాతంతో వీటిని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. విద్యుత్ అధికారులు స్పందించాలని, చిన్నపాటి వర్షాలకే విద్యుత్ తీగెలు తెగిపడినా పట్టించుకునే అధికారి లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానిక ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించాలని పేర్కొన్నారు.

# ఐకెపిఎస్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ

నందలూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త



మండలంలో శనివారం ఉదయం ఐకెపిఎస్ నాయకుల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి రైల్వేపరిశ్రమల నిమిత్తం గతంలో 2006 నుండి 2022 వరకు చేపట్టిన కార్యక్రమాల దృష్ట్యా అన్నిపార్టీల నాయకులతో కలిసి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గతంలో రైల్వే పరిశ్రమ వరకు 77 రోజులు మండలంలో రిలే నిరాహారదీక్ష చేపట్టడం జరిగిందని, అప్పటి నాయకులు, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు దీక్షలో పాల్గొని వారియొక్క సంఘీభావం తెలిపి ఈ ఉద్యమాన్ని ఢిల్లీ పెద్దల వరకు తీసుకెళ్లడం జరిగిందని అప్పటి రైల్వేమంత్రి లాలూప్రసాద్‌యాదవ్, మంత్రులు స్పందిస్తూ నందలూరులో వ్యాగిన్ రిపేరు షాపు నిర్మిస్తామని హామి ఇవ్వడం జరిగిందని అనంతరం వ్యాగిన్ రిపేరు షాపును సికింద్రాబాదుకు తరలించారని, అక్కడి నుండి ఖాజీపేటలో స్థలం లేనందున మౌలాలికి తరలించడం, అనంతరం రాయలసీమలోని కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేశారు. ఇలా మారుస్తూ నేటికి వ్యాగిన్ రిపేరు షాపు కార్యరూపం దాల్చందని రైల్వే పరిసరాల నిమిత్తం శనివారం ఉదయం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. నందలూరులో ప్రత్యామ్నాయంగా రైల్వే ఆస్తులు వందలాది ఎకరాలు ఉన్నప్పటికి ఏ పరిశ్రమ లేక మూతపడుతూ ఉన్నా యని ఏదోక వంకతో దరిదాకా వచ్చిన ఏదోక నాయకుడి అండదండతో వేరే జిల్లా లకు పరిశ్రమలు తరలిపోతున్నాయని దీన్ని దృష్టిలో ఉంచుకొని నందలూరులో పరిశ్రమ కొరకు మరోమారు ఢిల్లీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అఖిలపక్ష నాయకులు సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపిఎస్ నాయకులు మస్తానయ్య, అరిగెల రాంప్రసాద్, మహేష్, ఆకుల చలపతి, జగదీశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, జుల్ఫీకర్, డేవిడ్

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డా॥ దాసరి సుధ

బద్వేలు రూరల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని, సామాన్య, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డా॥ దాసరి సుధ అన్నారు. మండల పరిధిలోని పుట్టాయపల్లె, పుట్టాయపల్లె బీసి కాలనీ, ఎస్సీ కాలనీలలో వైసీపీ సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, జడ్పీటీసి చిన్న పోలిరెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు శాశ్వత పరిష్కారానికి చొరవ చూపాలని తహసీల్దారుకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత వరకు అందాయని తెలుసుకోవడానికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, డిఎల్‌డివో రామకృష్ణయ్య, వైసీపీ మండల కన్వీనర్ బోడపాడు రామసుబ్బారెడ్డి, మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ సుజాత, వైసీపీ యువజన విభాగం జిల్లా నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చింతలచెరువు ఉప సర్పంచ్ రవి కుమార్ రెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, పుట్టాయపల్లె సర్పంచ్ జయరామిరెడ్డి, పోగుల మల్లేశ్వర్ రెడ్డి, సీఐ హనుమంత్ నాయక్, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఐసీడీసీ సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంతగాని తోడల్లుడు ఆకస్మిక మృతి

## దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన పంతగాని అభిమానులు

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 10



ప్రభాతవార్త

రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తోడల్లుడు వేణుగోపాల్ ఆకస్మికంగా మృతిచెందాడు. చిత్తూరు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ శివప్రసాద్ మొదటి అల్లుడు వేణుగోపాల్ కాగా రెండో అల్లుడు పంతగాని నరసింహప్రసాద్‌లు. అయితే వేణుగోపాల్ మృతి సమాచారం తెలుసుకొన్న పంతగాని నరసింహప్రసాద్ అభిమానులు తీవ్ర దిగ్భ్రాం తిని వ్యక్తం చేశారు. వేణుగోపాల్ అంత్యక్రియలు ఆదివారం చంద్రగిరి సమీపంలో జరుగుతాయని నరసింహప్రసాద్ తెలిపారు.

# ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం అక్రమం

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాయినాథ్‌శర్మ

కమలాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌ఛార్జి గండ్లూరు ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై ప్రొద్దుటూరు 3వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయడం అక్రమమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ అన్నారు. కమలాపురంలో శనివారం సాయంత్రం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. పోలీసులు వాస్తవాలను విచారించకుండా పిర్యాదు దారుడి పూర్వాపరాలు తెలుసుకోకుండా తెదేపా నాయకుడు అనగానే ముందూ వెనకా ఆలోచించకుండా కేసు నమోదు చేయడం విచారకరమన్నారు. కిశోర్ అనే వ్యక్తి తెదేపా కార్యాలయానికి వచ్చి ప్రవీణ్‌పై దూషణకు దిగి దాడి చేయడానికి ప్రయత్నించగా అక్కడ ఉన్న వారు అతనిని పట్టుకొని త్రీటౌన్ పోలీసులకు అప్పగిస్తే పోలీసులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై కేసు నమోదు చేయడం చూస్తే ఈ రాష్ట్రంలో పోలీసు వ్యవస్థలోని కొందరు ఏ స్థాయికి దిగజారిపోయారో అర్థం కావడం లేదన్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై నమోదైన కేసును తక్షణమే పోలీసులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీకి వినతిపత్రం కూడా పంపుతున్నామన్నారు.

# యాలగిరివారిపల్లిలో కార్డన్ సర్చ్

## - రికార్డులు లేని 28 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు, 2 ట్రాక్టర్లు సీజ్

బి.కొత్తకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



కార్డన్ సర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

మండలంలోని సూరపువారిపల్లి పంచాయతీ యాలగిరివారిపల్లిలో పోలీసులు శనివారం తెల్లవారు జామున కార్డన్ సర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని తనఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు సక్రమంగా లేని 28 ద్విచక్రవాహనాలను, 2 ఆటోలను, 2 ట్రాక్టర్లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నట్లు మదనపల్లి రూరల్ సీఐ శివాంజనేయులు, బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్‌లు తెలిపారు. కార్డన్ సర్చ్‌లో భాగంగా మదనపల్లి రూరల్ సీఐ శివాంజనేయులు ఆధ్వర్యంలో బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్, ముదివేడు ఎస్ఐ సుకుమార్, నిమ్మనపల్లి ఎస్ఐ ఫాతిమా, రామసముద్రం ఎస్ఐ రవీంద్రబాబులతో పాటు రూరల్ పరిధిలోని పోలీసు సిబ్బంది కలసి శనివారం తెల్లవారుజామున యాలగిరివారిపల్లిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఇంటిని అణువణువూ శోధించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నామని, సక్రమమైన రికార్డులను తీసుకొస్తే వాహనాలను వదిలిపెట్టడం జరుగుతుందని, లేని పక్షంలో వాహనాలను కోర్టుకు అప్పగించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ కలసిమెలసి ఉండాలని, వర్గబేధాలు, వైశమ్యాలు విడనాడాలని సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే నారాయణమ్మ అనే మహిళ ఇంట్లో 24 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. దీనితో ఆ ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

# చదువుల తల్లిని సన్మానించిన ఉపాధ్యాయ సంఘ నాయకులు

బద్వేలు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు.

ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో 625/720 మార్కులు సాధించి ఆలిండియాలో 10924 ర్యాంకు పొందిన బద్వేలు పట్టణంలోని ఆంజనేయ నగర్ చెందిన కీ॥శే॥ సోమిశెట్టి రమేష్, భారతి ల కుమార్తె ఇందూజను పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్ మరియు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా రవి శంకర్ మాట్లాడుతూ ఇందూజ 10వ తరగతి వరకు బద్వేలులోనే విద్యాభ్యాసం సాగించి, తొలి ప్రయత్నంలోనే నీట్ పరీక్షలో విజయం సాధించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్తులో ఇందూజ మంచి వైద్యురాలై సమాజంలోని పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవలందిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఇదే విధంగా బద్వేలు నియోజకవర్గంలో పలువురు నీట్ పరీక్షలో విజయం సాధించారని, త్వరలో వారందరినీ సన్మానించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆవుల వెంకట్, చంద్రశేఖర్, శివరాజ్, అంకయ్య, వెంకట రమణయ్య, థామస్, రవి, రాజా రఘువర్ధన్, సుందర రాజు, చిన్ని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మధుసూదన్ భట్టర్‌కు గానుగపెంట అవార్డు ప్రధానం

బద్వేలు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :



అవార్డుకు ఎంపికైన మధుసూదన్ భట్టర్ దంపతులు.

కడప నగరానికి చెందిన ఆధ్యాత్మిక అర్చకులు మయూరం మధుసూదన్ భట్టర్ డా॥ గానుగపెంట సాహితీ కళాపీఠం అవార్డుకు ఎంపికైనట్లు నిర్వాహకులు గోకుల్ తెలిపారు. ఈ నెల 16వ తేదీన గాలి ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో విద్వాన్ గానుగపెంట హనుమంతరావు 76వ జన్మదిన సందర్భంగా ఈ పురస్కారాన్ని ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డు క్రింద మధుసూదన్ భట్టర్, భార్య జయశ్రీ దంపతులకు వస్త్రములు, ప్రశంసా పత్రం, జ్ఞాపిక, నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించడం జరుగుతుందన్నారు. మధుసూదన్ నాలుగు దశాబ్దాలుగా ఆధ్యాత్మిక రంగంలో లబ్ధ ప్రతిష్ఠలతో పాటు ఎన్నో కార్యక్రమాలు చేపట్టేవారని, ఇందు కోసం ఈ పురస్కారం అందజేయడం జరుగుతుందని పలువురు శిష్యులు, సాహితీవేత్తలు, పురోహితులు హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత ఐలమ్మ

బద్వేలు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త



ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వృత్తిదారుల సంఘం నాయకులు వీరశేఖర్.

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని చేతి వృత్తిదారుల సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వీర శేఖర్ అన్నారు. ఐలమ్మ 37వ వర్ధంతి సందర్భంగా స్థానిక జె.వి.భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యదర్శి జకరయ్య, రజక వృత్తిదారుల సంఘం నాయకులు రామకృష్ణ, సమైఖ్య ఏరియా కార్యదర్శి సంజీవ రాయుడు, సుబ్రమణ్యం, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని సీపీఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. చాకలి ఐలమ్మ 77వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్ర, రజక వృత్తిదారుల సంఘం నాయకులు నాగరాజు, సుబ్బరాయుడు, వెంకట సుబ్బయ్య, చేతి వృత్తిదారుల సంఘం నాయకులు వెంకట రామయ్య, మహిళా సంఘం నాయకులు జ్యోతమ్మ, గౌతమి, సుజాత, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# కన్యాకపరమేశ్వరీ ఆలయానికి వెండి వితరణ

ఒంటిమిట్ట, సెప్టెంబర్10



ప్రబాతవార్త:

స్థానిక కన్యాకపరమేశ్వరీ ఆలయానికి ఆమ్మవారి భక్తుడు మాలేపాటి రమేష్ కుమార్ 500 గ్రాముల వెండి వితరణగా ఇచ్చారు. శనివారం స్థాని క కన్యకా పర మేశ్వరీ ఆలయంలో రమేష్‌బాబు తన కుటుంబ సభ్యులతో కలి సి వచ్చి ఆర్య వైశ్య సంఘం ఆధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్‌బాబుకు ఆంద జేశారు.500 గ్రాముల బరువుగల వెండి వస్తువులను ఆందజేశారు. హారతి పళ్ళెం వెండి గిన్నె, ఉద్దరేని వస్తువులు ఆందజేశారు. ఆంతకు ముందుగా కన్యాకపర మేశ్వరీ ఆమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆర్చకులు రమేష్‌కుమార్ కుటుంబసభ్యులకు స్వాగతం పలికి ఆలయ మర్యాద లు చేశారు. ఆమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవాసమితి అధ్యక్షులుగా గొల్లపూటి శివ

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాజంపేట కాకతీయ సేవాసమితి అధ్యక్షునిగా రాజంపేట మండలం ఎగువబసినాయుడు గారిపల్లెకు చెందిన గొల్లపూటి శివనారాయణచౌదరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సమావేశంలో హాజరైన నేతలు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. గౌరవాధ్యక్షునిగా మిట్టమీదపల్లెకు చెందిన పొందూరు కొండయ్యనాయుడు, అధ్యక్షునిగి గొల్లపూటి శివనారాయణచౌదరి, సెక్రటరిగా వైబిఎన్‌పల్లెకు చెందిన కొల్లా రెడ్డయ్యనాయుడు, కోశాధికారిగా దగ్గుబాటి నాగభూషణం, చీఫ్ ప్యాట్రన్‌గా వేమన సతీష్‌ను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొంటామన్నారు. కమ్మ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడుతానన్నారు. అన్ని సామాజిక వర్గాల్లోని పేదలకు తమవంత సహాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి.లక్ష్మీనారాయణ, రాజంపేట, పెనగలూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, నంద లూరు తదితర మండలాలకు చెందిన కమ్మ సామాజికవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన పిటిఎం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 38 సంవత్సరాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరింపు చేసుకొని ఆనందోత్సవాలతో శనివారం రోజున సంతోషంతో గడిపారు. 1983.-84 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న అలనాటి విద్యార్థులు ఎక్కడెక్కడో ఏయే ప్రదేశాల్లో వివిధ ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో తదితర వ్యాపారాల్లో స్థిర పడ్డా వారందరూ ఒక్కచోట ఏకమై కలవాలని భావించారు. అనంతరం వారు అనుకున్న విధంగానే పిటిఎంలో శనివారం రోజు పూర్వ విద్యార్థుల చదువుకున్న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు తోటి మిత్రులతో తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ప్రతియేటా ఇలాగే సంతోషంగా కలుసుకుందామని ఒక పండుగల జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అందరూ కలిసి సుఖ సంతోషాలతో భోజనాలు చేశారు.

# స్నేహితులే ఆపద్బాంధవులు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



నిజ జీవితంలో ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా చివరికి ఆపదలో ఆదు కునేది ఒక్క స్నేహితుడేనని చంద్ర అన్నారు. ఇటీవల కాలంలో ఓబులవారిపల్లె మండలం పాపిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పాణ్యం మునెయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో అతని లివర్ చెడిపోయి ఉండడం వల్ల లివర్ శస్త్ర చికిత్స కోసం రూ.30లక్షలు ఆసుపత్రి వారు అవసరమని చెప్పడంతో 2000-01లో ముక్కావారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న తోటి స్నేహితులు విషయం తెలుసుకొని ఆపదలో, అనారోగ్యంతో బాధపడుతున్న తన స్నేహితునికి రూ.1.60లక్షలు ఆర్థిక సాయం అందజేయడం ఎంతో అభినంద నీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్నేహానికి ఏదీ సాటి రాదని తోటి స్నేహితులు మంచి మనసుతో ఆర్థిక సాయం చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామస్థులు అభినందించారు. కార్య క్రమంలో చంద్ర, సురేష్, నగినాల సుబ్రమణ్యం, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఓబులశారిపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం బి.కమ్మ పల్లెకు చెందిన కాలువ నరసమ్మ(55) ఇటీవల జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రి లో చికిత్స చేయించుకున్నా నయం కాక మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. బి.కమ్మపల్లె పంచాయతీలో బొమ్మవరం పంచాయతీల్లో జ్వరాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సీజ నల్ వ్యాధులు ప్రభలడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు కూడా గ్రామాల్లో పర్యటించి జ్వరాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని ఎండీవో విజయారావు సూచించారు. జ్వరాలు వచ్చినప్పుడు వెంటనే వాటి పరిష్కార మార్గాలు చూపి నిర్లక్ష్యంగా చేయకుండా వైద్యం చేయించుకోవాలని తెలిపారు.

# సాంబమూర్తి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:



రాయచోటి మండలం దిగువ అబ్బవరం గ్రామం ఇందుకూరిపల్లె నివాసి ఛానెల్ రిపోర్టర్ సాంబమూర్తి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ఏరియా ఆసుపత్రిలో ఉంచిన సాంబమూర్తి భౌతికకాయాన్ని ఆయన సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరరాజు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఫయాజుర్ రెహామాన్, బేపారి మహమ్మద్ ఖాన్, అన్నా సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జ గణపయ్య నిమజ్జనం వేడుకలు

## ఎంఎస్ఆర్ కాలనీలో 5 లక్షలు పలికిన వినాయకుడి లడ్డు

రాయచోటి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



లంబోదరునికి నైవేద్యంగా పెట్టిన లడ్డు ప్రసాదంను వేలం పాటలో అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన వైసిపి నేత కోడి శ్రీనివాసులురెడ్డి ఐదు లక్షల రూపాయలు పాటపాడి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకొన్నారు. పట్టణంలో మదనపల్లె రోడ్డు ఎంఎస్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు 11 కిలోల లడ్డును 11 రోజుల పాటు గణపయ్యకు నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. అనంతరం 11వ రోజు విఘ్నేశ్వరున్ని నిమజ్జనం వేడుకలలో భాగంగా మొదటగా లడ్డు ప్రసా దంను వేలం పాటను నిర్వహించారు. చాలా మంది ఈవేలం పాటలో ఉత్సా హంగా పాల్గొని అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎంఎస్ఆర్ కాల నీ లడ్డు ప్రసాదాన్ని కోడి శ్రీనివాసులురెడ్డి, ఐదు లక్షల రూపాయలతో పాటపాడి దక్కించుకొన్నారు. ఉత్సవ కమిటి సభ్యులు కోడి శ్రీనివాసులురెడ్డిని పట్టు వస్త్రా లతో సత్కరించారు. లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం బొజ్జ గణపయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించి

# జిల్లా కమిటీ సమావేశం..

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



బుకర్య మస్జీద్ ఆవరణలో శనివారం ఏపీ మషాయక్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయశా జకావద్దీన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రత్యేక ముఖ్యంగా అతిథులుగా ఈ కార్యక్రమానికి 7 జిల్లాల నుంచి పీఠాధిపతులు మరియు ఉల్మాలు సయ్యదే సాదాత్తో పాటు ముస్లిం సోదరులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చాలా సున్నితంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నుంచి సయ్యద్ ఫకృద్దీన్ హుసేని నాయక్ మొహమ్మద్ అమీనుల్లా, జమ్మలమడుగు నుంచి సయస జిలానీ, ప్రొద్దుటూరు నుంచి సయ్యద్ షా అబ్దుల్ మాలిక్, వెంకటగిరి నుంచి సయ్యద్ సైఫాతిన్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులు పాల్గొన్నారు. వారందరికీ రాష్ట్ర కార్యదర్శి సిరాజ్ బుకారి ధన్యవాదాలు తెలిపారు.

# 5 లీటర్ల సారాయి పట్టివేత

## - కేసు నమోదు

చిన్నమండెం, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:

మండలంలోని కేశాపురం గ్రామం హరిజనవాడలో శనివారం నాటుసారా అమ్ముతున్న తలారి నాగరాజును ఎస్ఐ రామాంజునేయుడు సిబ్బందితో దాడి చేసి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి 5 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అతన్ని కోర్టుకు హాజరుపరుస్తామన్నారు.

# కొత్తకోడూరుకు నేటినుండి విద్యుత్తు సరఫరా

రైల్వేకోడూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని కొత్త కోడూరుకు శనివారం నుండి విద్యుత్తు సరఫరాను ఏర్పా టు చేస్తున్నట్లు రై ల్వే కోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి పేర్కొన్నా రు. ఈ సందర్భం గా కొంతకాలంగా ఈ ప్రాంతం నం దు విద్యుత్తు లేక పోవడంతో సమా చారం తెలుసుకొన్న ఉపసర్పంచ్ తోట శివసాయి, ఎమ్మెల్యే కొరముట్ల, ధ్వజారెడ్డి సహకారంతో విద్యుత్తును ఏర్పాటు చేశామని సాయి పేర్కొన్నారు.

**పాసుపోర్టు పోయినది**

పటం శంషాద్ భర్త : కె. అమీర్ బాష డోర్ నెం. 6/65, నల్లగుట్టపల్లె గ్రా॥ రామాపురం మం॥ అన్నమయ్య జిల్లా, పాసుపోర్టు నెం.M 049 3271 పాసుపోర్టు పోయినది. దొరికి నచో ఈ క్రింది నెంబర్‌కు తెలుపుగలరు. 8341832831

## అసంఘటిత రంగాన్ని బలోపేతం చేసేందుకే సంఘం ఏర్పాటు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



అసంఘటిత రంగాన్ని బలోపేతం చేసే కోణంలో రాష్ట్ర టిఎన్టియుసి ఆధ్వ ర్యంలో రాష్ట్ర భవన నిర్మాణ, శ్రామిక, వృత్తిదారుల సంఘం పేరుతో ఒక కార్మిక సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేశామని ఆ సంఘ ఉపాధ్యక్షుడు వేముల సుబ్బారావు అన్నారు. టిఎన్టియుసి కడప పార్లమెంట్ అధ్యక్షుడు చింతకుంట కుతు బుద్దీన్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ముక్తియార్ నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుటుంబ భృతి కోసం శ్రమచేసే రంగాలు రాష్ట్రంలో అనేక లక్షల కుటుంబాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి బాగోగులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. టిఎన్టియుసి రాష్ట్రంలో అసంఘ టిత కార్మికులను బలోపేతం చేసే కోణంలో ఒక కార్మిక సంఘాన్ని రీస్టార్ట్ చేశామని, రాష్ట్ర భావన నిర్మాణ శ్రామిక వృత్తిదారుల సంఘంలో లక్ష మందికి తక్కువ కాకుండా సమీకరిస్తామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ఈ సంఘానికి అనుబంధంగా చైతన్యవంతులనుచేసి వీళ్లకు ఉన్నటువంటి హక్కులను కాపాడుతామన్నారు. అనంతపురం పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షుడు నాగ భూష ణాన్ని ఈ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,కడప పార్లమెంటు టిఎన్టియుసి అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్ ఈ సంఘానికి జనరల్ సెక్రటరీగా నియ మించామన్నారు. ఈ సమావేశంలో టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి బాలమున్ రెడ్డి, కడప జిల్లా కార్యదర్శి మూలే పుల్లారెడ్డి, స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగళ్ళులో వైభవంగా గణేష్ నిమజ్జనం

కురబలకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



మండలంలోని అంగళ్ళులో శనివారం గణేష్ నిమజ్జనం వైభవంగా నిర్వహిం చారు. పోరెడ్డివారిపల్లెలో సర్పంచ్ పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు ట్రాక్టర్ పల్లకిలో ఏర్పాటు చేసి బళ్ళారిడ్రమ్స్, మంగళవాయిద్యాలతో రంగులు చల్లుకొంటూ యువత కేరిం తలు కొడుతూ, కోలాట భజనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి చెరువులో నిమజ్జ నం నిర్వహించారు. మొలకవారిపల్లెలోని గణేష్ నిమజ్జనం నిర్వహించారు. అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువకులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

## తొందరపాటు నిర్ణయాలు వద్దు : వైద్యాధికారి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

విద్యార్థులు క్షణికావేశాలతో తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ప్రముఖ ప్రభుత్వ వైద్యాధికారిణి రాధిక అన్నారు. శనివారం జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన సైకైయాటిస్టు ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ మదన పల్లెలో ఆధునిక సమాజంలో విద్యార్థులు మొబైల్‌పోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పొరపాట్లు చేస్తే వారిని మందలించే హక్కు తల్లిదండ్రు లకు ఉంటుందని విద్యార్థులు గ్రహించి సంయమనం పాటించాల న్నారు. క్షణికావేశానికిలోనై ఆత్మహత్యలు చేసుకోవడం అవివేకమన్నారు. ఈ సమావేశం లో జ్ఞానాంభిక కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, గౌతమి, కమాల్ బాషాలు పాల్గొన్నారు.

## ఎంపి మిథున్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి శనివారం సర్పంచ్ మహేష్, రాష్ట్ర కాపునాడు యువ అధ్య క్షులు మిద్దింటి కిషోర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపికి తిరుపతిలో పుష్ప గుచ్చం అందజేసి ముందు గా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జరిగే ఎంపి పుట్టినరోజు వేడుకల సంధర్భం గా అన్నదానం, రక్తదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ కాపునాడు ప్రధాన కార్యదర్శి రాజన్న పాల్గొన్నారు.

## వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శని వారం చోటు చేసుకొన్నాయి. బాధితుల కథనం మేరకు తంబళ్ళపల్లె మండలం గుండ్లపల్లెకు చెందిన సురేష్(25) కుటుంబసభ్యులతో గొడవపడి పురుగులు మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు బాధి తున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములకలచెరువు మండలం పర్తికోటకు చెందిన శ్రీనివాసులు, రేఖ(30) దంపతులు కుటుంబ సమస్యలపై గొడవపడ్డారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై రేఖపురగులు మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించి కుటుంబ సభ్యులు బాధితురాలిని మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ములకలచెరువు పోలీసు లకు తెలపగా పోలీసులు కేసును విచారిస్తున్నారు.

## పొలం వద్ద ఘర్షణ వ్యక్తికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

పొలం వద్దజరిగిన ఘర్షణలో వ్యక్తపై దాడిచేసి గాయపరిచిన సంఘటనన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మండలంలోని కాటిపేరిగ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం(40) వదిన అయిన చౌడమ్మ పాడిఆవు మేపుకునేందుకు పొలానికి తీసుకెళ్లింది. పొలంలో మేస్తున్న వీరి పక్క పొలంలోకి చొరబడి మేతమేస్తుండగా గమనించిన రాఉ అమెను వారించి కొట్టబోయాడు. ఇదిచూసిన సుబ్రమణ్యం అడ్డుకోవడంతో ఇతనిపై దాడిచేసి గాయపరిచాడు. గాయపడిన ఇతనిని జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

## ఆటో బోల్తా ...ముగ్గురికి గాయాలు

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

ఆటో బోల్తా పడిన ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం పుంగనూరులో చోటు చేసుకొంది. బాగేపల్లికు చెందిన నవీన్(22) పూజగానిపల్లెకు చెందిన పవన్(22) హరిప్రసాద్(15) సొంత పనుల మీద ఆటో లో మదనపల్లెకు వస్తుండగా మార్గమధ్యంలోని సుగాలిమిట్ట వద్ద ఆటో ఆదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు గాయ పడ్డారు. వీరిని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు.

## పిఎం కిసాన్ ఈకెవైసికి గడువుపెంపు

కలికిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



రైతులు పిఎం కిసాన్ పథకం కింద ఆర్థికసాయం పొందేం దుకు ప్రతి రైతు ఈకేవైసి చేసుకోవాలని ప్రభుత్వం మరోసారి ఈనెల 12వ తేది వరకు గడువు పెంచినట్లు ఏఓ మమతారెడ్డి పేర్కొన్నారు. అధికసంఖ్యలో రైతులు ఈకేవైసి చేసుకోనందున ప్రభుత్వం అవకాశం ఇస్తూ గడువు పొడిగించినట్లు తెలిపారు. ఇప్పటికి ఈకైవైసి చేసుకోని రైతులు 12లోపు రైతు బరోసా కేంద్రాల్లో, మీ సేవా కేంద్రాల్లో చేసుకోవాలని సూచించారు. ఈకేవైసి చేసుకొన్న రైతులకు ప్రభుత్వం మంజూరు చేస్తుం దన్నా రు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగంచేసుకోవాలని కోరారు.

## వివాహిత ఆత్మహత్య

కురబలకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:

కురబలకోట మండలం తెట్టు పంచాయితీ దొమ్మన్నబావికి చెందిన మహేశ్వరి(20) ఇంటిలోనే ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు దొమ్మన్నబావికి చెందిన శ్రీనాథ్ భార్య మహేశ్వరీకి మతిస్థిమితం కోల్పోయి ఇంటివద్దే ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు గమనించి మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమిం చడంతో మృతి చెందింది. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రారంభోత్సవం కాదు.. ప్రజా సమస్యలే ముఖ్యం

– ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమం కోసం చేసే పను లకు ప్రారంభోత్సవాలు నాకు ముఖ్యం కాదు.. నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే నా కర్తవ్య మని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలి పారు. శనివారం ఆయన పరసతోపు పంచాయతీ మోడల్ స్కూల్ సమీపంలోని జగనన్న హౌసింగ్ కాలనీకి వేసిన తాగునీటి బోరును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క నిరుపేదకు పక్కా ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ఎన్నడూ లేనివిధంగా ఇల్లు మంజూ రు చేయించానని లబ్ధిదారులకు మౌలిక సదుపాయాల ఏర్పాటులో అధికారులు పూర్తి సహకారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సైతం తంబళ్లపల్లె నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన స్ఫూర్తితో అధికార యంత్రాంగం పని చేసి ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు నిర్మించేంత వరకు విశ్రమించ రాదన్నారు. మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, మండల వైకాపా అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజని, సురేంద్ర, రాష్ట్ర పద్మశాలి సంఘం డైరెక్టర్ సురేంద్రనాథ్‌లు మాట్లాడుతూ తంబళ్ల పల్లె నియోజకవర్గం నేడు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చొరవతో అభివృద్ధి బాటలో పయనిస్తోందని మనకు ఆయన దేవుడిచ్చిన వరమని ప్రశంసించారు. అనంతరం ఎమ్మెల్యే తాగునీటి బోరును స్విచ్ ఆన్ చేసి లబ్ధిదారుల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ అనసూయమ్మ, సర్పంచ్‌లు పార్వతమ్మ, శ్రీనివాసులు, నీలూ మైనుద్దీన్, ఎంపీ టీసీలు సరోజమ్మ, కరీం, ఆర్బీకే ఛైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, మల్లయ్య, కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, తహసీల్దారు కళావతి, ఎంపీడీవో ఆనంద్ కుమార్, హౌసింగ్ డీఈ శ్రీహరి రావు, ఏఈలు హరినాథ్, సుజాత, ఎంఈవో త్యాగరాజు, ఐకేపీ ఏపీఎం మురళీ, ఏపీవో మాధవి, సచివాలయ ఉద్యోగులు, సర్పంచులు, ఎంపీ టీసీలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

కలికిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



వాల్మీకిపురం ప్రాజెక్టు పరిధిలోని కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ, కలకడ మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్య కర్తల పోస్టులకు, మినీ అంగన్ వాడీ కార్యకర్తల పోస్టులు, సహా యకులు పోస్టుల భర్తీకోసం ఆహ్వానిస్తున్న ప్రాజెక్టు సిడిపిఓ భారతి పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టుల 2, మినీ అంగన్‌వాడీ కార్య కర్తల పోస్టులు 2, అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులు 21 మొత్తం 25 పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుంచి ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుం దన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తులు ఈనెల 16వరకు గడువు ఉన్నాదన్నారు. దరఖాస్తుదారులు 10వతరగతి చదివి, 21నుంచి 35లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ధరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆయా పరిధిలోని వారికి మాత్రమే అన్నారు. కార్యకర్తల పోస్టులకు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టు లకు ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సహా యకురాలు పోస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉండి 45 ఏళ్ళు లోపు ఉండాలన్నారు. మినీ అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వ నిబంధనలు ప్రకారం భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

## కురబలకోట గ్రామీణ రోడ్లకు మహర్దశ

మండల ప్రత్యేక ఆహ్వానితులు చంద్రశేఖర్‌రెడ్డి

కురబలకోట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని కురబలకోట మండలం లోని గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అత్యధిక నిధులు మంజూరు చేసి నట్లు మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మొదట విడతలో మండలంలోని మూరుమూల గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ తారు రోడ్లును వేసేందుకు 18రోడ్లకు రూ.1906లక్షలు, రెండవ విడతలో 15 రోడ్లకు రూ.2190లక్షలు మంజూరు చేయించారని ఆయన తెలిపారు. పనులు ప్రారం భమైనట్లు ఆయన తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల జీవితాలు మెరుగుపరిచేం దుకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పార దర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది పొందుతున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని ఈశ్వర్ రెడ్డి నగర్‌లో గురువారం సాయంత్రం సర్పంచ్ మోపూరి ప్రశాంతి, ఎంపీపీ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరిగి స్థానిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజ లకు సహాయం చేసి ప్రేమతోనే ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి సొరి సుభాష్ రెడ్డి సోములవారిపల్లి ఉప సర్పంచ్ రామకృష్ణారెడ్డి మాజీ సర్పంచ్ గోపిరెడ్డి రమణయ్య ఎంపిటిసిలు నరసింహులు గోటూరు వెంకటేష్ వైసీపీ పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, బొందిలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రసపుత్ర రజని రాగా నరసింహారావు నంగ నూరు పల్లె యాలం శంకర్ యాదవ్, కౌన్సిలర్లు వైసిపి నాయకులు ఆచారి కాలనీ శివారెడ్డి, కంభం పాములేటి సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమకేసులను ఎదుర్కొనే శక్తి ప్రవీణ్‌కు ఉంది

నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు లక్ష్మీనారాయణమ్మ

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ అధికార పక్ష వైసిపి నాయకుల అక్రమ కేసులకు టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డిబెదరని ధైర్యం గా ఎదుర్కొనే శక్తి ప్రవీణ్‌కు ఉందని నియోజక వర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు లక్ష్మీనారాయణమ్మ పేర్కొ న్నారు శనివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లా డుతూ ప్రవీణ్ రెడ్డి పై వైసీపీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఆమె విరుచు కబడ్డారు.. వైసీపీ అంతర్గత కలహాలతో బలహీనపడిన నేపథ్యంలో ఓడిపోతామన్న భయంతో ప్రవీణ్‌రెడ్డిపై అక్రమ కేసులు బనయించడాన్ని ఆమె తప్పు పట్టారు. అధికారపక్షం నాయకులలాగా ప్రవీణ్ ఎటువంటి కేసు లకు భయ పడే లేదని ఆమె తెలిపారు. కిషోర్ అనే వ్యక్తి తమ కార్యాలయం చుట్టూ కత్తి పట్టుకొని తిరుగుతున్నాడని టిడిపి కార్యకర్తలు కొందరు అతనిని అడుగగా వారిపై దాడికి ప్రయత్నం చేశారని తెలిపారు ఇరువురి మధ్య కొద్దిసేపు వాగ్వాదం జరుగు తుండగా టిడిపి కార్యాలయంలో ఉన్న ప్రవీణ్ రెడ్డి వచ్చి సర్ది చెప్పారే తప్ప దాడులకు దిగ లేదన్నారు కానీ అధికారపక్షం నాయకులు దగ్గరుండి అజ్ఞాత వ్యక్తి కిషోర్‌ను ప్రోత్సహించినట్లుగా వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీ మాట్లాడ టంపై అధికార పక్షం నాయకులే ఈ తతంగం నడిపించినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి మహిళా నేత ఎల్. లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిన సెలవు ప్రకటించాలి

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి రోజును సెలవు దినంగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి యువసేన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. రామాయణం మహాకావ్యాన్ని రచించి దాని గొప్పతనాన్ని ప్రపంచ నలు మూలల తెలిసేలా చేసిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి రోజు ప్రభుత్వ సెలవుదినంగా లేకపోవడం చాలా బాధాకరమని ఏపీ వాల్మీకి యువసేన గౌరవ అధ్యక్షులు నల్లబోతుల నాగరాజు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వాల్మీకి జయంతి రోజు సెలవుదినంగా ఉందని పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రంలో 2005లో వాల్మీకి జయంతిన సెలవు దినంగా ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని 40 లక్షల వాల్మీకి బోయల కోరికను నెరవేర్చాలని కోరారు.

## మహాగణి మొక్కల పెంపకంపై అవగాహన

గుర్రంకొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మహాగణి మొక్కలు పెంపకంపై రైతు లకు రీడో స్వచ్ఛంధ సేవాసంస్థ అధ్వ ర్యంలో శనివారం అవగాహనా కార్య క్రమం నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి గా చతుర్వేధ హైదరాబాదువారి తరపున తులసిబాయి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిరీడో స్వచ్ఛంధ సేవాసంస్థ ప్రధాన కార్యదర్శి డా. ఐలా ఈశ్వరయ్య, తులసీబాయి మాట్లాడుతూ ఈ మహాగణి మొక్కల పెంపకం వలన అనేక ఉపయోగాలు వున్నాయన్నారు ఎకరం పొలంలో 500ల మొక్కలు నాట వచ్చు నన్నారు. ఒక మొక్క సుమారు 70అడుగులు పొడవు పెరుగుతుంద న్నారు. మూడు సంవత్సరాలు మాత్రమే దీనిని సంరక్షించాలి. ఎలాంటి ఎరువులు వాడవలసిన అవసరములేదన్నారు. నిర్వహణ ఖర్చు వుండ దన్నారు. 5 సంవత్సరముల నుండీ ఎకరా పొలమునకు ప్రతి సంవత్సరము 12 సంవత్స రముల వరకూ కార్బన్ క్రిడిట్స్ రూ. 40 నుండీ 50 వేల రూపా యలు వస్తుం ది. ఈ మొక్క ద్వారా వచ్చే విత్తనాలు, కోత వ్యవధి దాటిన తరువాత మా కంపెనీవరే కొంటారని అన్నారు. ఈ మొక్క కోత తరువాత ఘనడుగు రూ. 1500లు దాకా వుంటుందన్నారు. అంతర పంటగా కూడా ఈ మొక్కలను పెంచుకోవచ్చునన్నారు. వివిధ రకాల చిరు పంటలు వేసకోవచ్చు. ఈ కలపను అందరూ సాగు చేసి ఎక్కువ ఆదాయాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో రైతులు, రీడో స్వచ్ఛంధ సేవాసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్లు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

జమ్మలమడుగులోని జాన్ స్కూల్‌లో జీసస్ పాస్టర్ అసోసియేషన్ వెల్ఫేర్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ డేవిడ్ పాస్టర్ల గౌరవ వేతనం, క్రైస్తవుల మ్యారేజ్ లైసెన్సు మరియు కమ్యూనిటీ హాలు చర్చీ నిర్మాణం కోసం క్రైస్తవులు అందరూ కూడా మైనార్టీ ఆఫీస్ ద్వారా అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. ఈ విషయమై అవగాహన సదస్సు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీసెస్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవ అగస్టీన్ రాజు, కార్యదర్శి రెవ బోనం ప్రభుదాస్, ట్రెజరర్ బిషప్ సంతోష్ విజయ్‌కుమార్, కడప జిల్లా ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మలెం విజయభాస్కర్, గౌరవాధ్యక్షులు బాల సుందరం, చంద్ర మోహన్, పాస్టర్ దేవదానం మరియు పాస్టర్ అసోసియేషన్ సభ్యులందరూ, పాస్టర్లు పాల్గొన్నారు.

## తెలుగు యువత అధికార ప్రతినిధిని మంజునాథను పార్టీ నుంచి బహిష్కరణ

పెద్దతిప్పసముద్రం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

రాజంపేట తెలుగు అధికార ప్రతినిధిగా తలారి మంజునాథ టిడిపి పార్టీలో కొనసాగుతున్న నేపథ్యంలో పార్టీ బహిష్కరణకు గురి అయ్యారు. అయితే టిడిపి పార్టీలో ఆ పదవి నుంచి తొలగించడం జరిగిందని పిటిఎం మండల కన్వీనర్ ఆ నంద్ రెడ్డి శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ.తెలుగుదేశం పార్టీ అధి ష్టానం ఆదేశాల ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి న ష్టం కలిగే పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనడం వంటి చర్యల పై అతనికి పార్టీ నుంచి బహిష్కరణ చేశారన్నారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి భవిష్య త్తులో ఎలాంటి కార్యక్రమాలు చేసినా తమ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. పార్టీలో ఉన్న టిడిపి పార్టీ శ్రేణులు ఎవ్వరైనా పార్టీ వ్యతిరేక కార్య క్రమాలకు పాల్పడితే క్రమశిక్షణ చర్యగా పార్టీ తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి హెచ్చరించారు.

## ఐదోసారి మొరవ పోతున్న పెద్దేరు ప్రాజెక్టు

తంబళ్లపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం జుంజురపెంట పంచాయతీలోని పెద్దేరు ప్రాజెక్టు ఈ ఏడాది గత వర్షాలకు ఐదో సారి మొరువ పోవడం విశేషం. పెద్దేరు ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో సుమారు 20 ఎకరాలు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాలతో పార్కులు ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేశారు. నేడు ఎమ్మెల్యే కొండ రోడ్డు నిర్మాణం చేపట్టి వేలాది మంది భక్తులు కొండ ఎక్కువతుండగా అదే విధంగా పెద్దేరు ప్రాజెక్టు పార్కు అభివృద్ధితో వందలాది మంది పర్యాటకులు హాజరై ఆహ్లాదకర వాతావర ణాన్ని ఆస్వాదిస్తున్నారు. ప్రతి ఆదివారం తంబళ్లపల్లె, ములకల చెరువు, పీటీఎం, బి.కొత్తకోట, పెద్దమండెం మండలాలతో పాటు మదనపల్లె, పొరుగు జిల్లాలైన కడప, సత్య సాయి జిల్లాల నుంచి పర్యాటకులు అటు దైవభక్తి, అటు మానసిక ఉల్లాసం పొందుతున్నారు.

## ఎరువులు అందుబాటులో ఉంచాలి

దువ్వూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



మండల పరిధిలో కేసీ కాలువ, తెలుగు గంగ తదితర కాల్వలకు నీరు వచ్చినందున రైతులకు అవసరమైన రసాయనిక ఎరువులు అందుబాటులో ఉంచాలని దువ్వూరు వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు తీర్మా నించారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమా వేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షులు వీరనారాయణరెడ్డి మాట్లా డుతూ రైతులకు అవసరమైన డీఏపీని అందుబాటులో ఉంచాలని, అలాగే రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ సబ్సిడీ పరికరాలు ఇవ్వాలన్నారు. ఒక ఎకరాకు కూడా తక్కువ కాకుండా ఈ పంట నమోదు చేయాలని కోరారు. వ్యవ సాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ డీఏపీ రసాయనిక ఎరువును అన్ని ఆర్‌బీకేలలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు అక్కడికి వెళ్లి కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద కూడా రసాయనిక ఎరువులు ఉన్నా యన్నారు. ఈ క్రాప్‌పై మాట్లాడుతూ రైతులు ఏ పంట సాగు చేశారో వాటి వివరాలు దరఖాస్తులో తెలపాలన్నారు. వాటిని పరిశీలించి నమోదు చేస్తా మన్నారు. వ్యక్తిగత సబ్సిడీ పరికరాలపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తామన్నారు. ఈ సమావేశంలో సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రాజంపేట తెలుగు యువత అధికార ప్రతినిధి పార్టీ బహిష్కరణ

ములకల చెరువు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:

పీటీఎం మండలంలోని పులికల్లు గ్రామానికి చెందిన రాజంపేట తెలుగు యువత అధికార ప్రతినిధి తలారి మంజునాథ్‌ను తెదేపా నుంచి బహిస్కరిస్తు న్నట్లు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి నుంచి శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పార్టీ వ్యతిరేక కార్య క్రమాల్లో పాల్గొంటున్నాడని పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఇతను భవిష్యత్తులో తెదేపాలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి వీలు లేదని తెలిపారు. విచారణ జరిపి పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సులు దువ్వూరులోకి రావాలి

దువ్వూరు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోకి ఆర్టీసీకి చెందిన కొన్ని బస్సులు మాత్రమే వస్తున్నాయని, కడప, కర్నూలు మీదుగా తిరిగే అన్ని బస్సులు దువ్వూ రులోకి వచ్చేలా చూడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆరవేటి హరికృష్ణ, మైదుకూరు డిపో మేనేజరు రామకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దువ్వూరుకు ప్రజా రవాణా వ్యవస్థ సక్రమంగా లేదన్నారు. కేవలం కొన్ని ఆర్టీసీ బస్సులు మాత్రమే వస్తున్నాయని ప్రతి ఆర్టీసీ బస్సు రావాలని, కంట్రోలర్ పాయింట్ ఏర్పాటు చేయాలని కోరారు. దువ్వూరు, ప్రొద్దుటూరు, గుడిపాడు రహదారిలో ఆర్టీసీ బస్సులు నడపాల్సిందిగా ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయా లన్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ సురేష్ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమం

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



రాయలసీమ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని శనివారం ఎంపీ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వా హక కార్యదర్శి హరిప్రసాద్ పాల్గొని తన ఓటు నమోదు చేసుకున్నారు. డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఎంపీ సురేష్ మాట్లాడుతూ డిగ్రీ పాసైన ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు.

## ఆత్మహత్యల నివారణకు కృషి చేద్దాం

ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం ర్యాలీలో ఏఎస్పీ తుషార్ డూడి

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా శనివారం కడపలోని కోటిరెడ్డి సర్కిల్‌లో ఇండియన్ సైకియా ట్రిక్ సొసైటీ, ఏపీ పోలీసు శాఖ సంయు క్తంగా అవగాహన సదస్సుతో పాటు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందితో నిర్వహించిన భారీ ర్యాలీని ఏఎస్పీ తుషార్ డూడి జెండా ఊపి ప్రారంభించారు. ఆత్మహత్యల నివారణపై ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఏఎస్పీ ఆవిష్కరించారు. కడప జిల్లా డీఎస్పీలు వెంకట శివారెడ్డి, చెంచుబాబు, రమణయ్య, బాలస్వామిరెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్య కార్యక్రమ వైద్యాధికారి డా.కవితా ప్రసన్న మాట్లాడుతూ సరైన సమయంలో సహాయం అందించి వీటిని నివారించవచ్చు నన్నారు. మానసిక వైద్యులు, చేయూత ద్వారా వీరి ఆలోచనా దృక్పథాన్ని మార్చవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప రిమ్స్ ప్రిన్సిపల్ సీఎస్ఎస్ శర్మ, రిమ్స్ మానసిక వైద్య నిపుణులు డా.వెంకటరాముడు, డా.యతిరాజు, డా.భారతి మరియు పట్టనంలోని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా.అశోక్, డా.హరిత, డా.నందీశ్వరరెడ్డి, సైకాలజిస్ట్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ర్యాలీని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీసుశాఖ వారికి, ర్యాలీలో పాల్గొన్న లయన్స్ క్లబ్ మెంబర్స్‌కు, వైద్య విద్యార్థులకు, నర్సింగ్ మరియు ఫార్మా-డి విద్యార్థులకు సైకియాట్రిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

## అందరికీ విద్య-అందరికీ ఉపాధి కోసం పోరాటం

– డీవైఎఫ్ఐ నూతన కార్యవర్గ కార్యదర్శి డీఎం ఓబులేసు

కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



అందరికీ విద్య – అందరికీ ఉపాధి అవకాశాల కల్పన కోసం కడప జిల్లాలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ సాధన కోసం ఉక్కు పిడికిలి బిగించి నిరుద్యోగ యువత పోరాటాలలో భాగస్వాములు కావాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) నూతన నగర కార్యదర్శి డీఎం ఓబులేసు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తరువాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయిందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మా ధాన్ని సృష్టిస్తున్నారని హిందూతత్వం వాదంతో లౌకిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా భారత రాజ్యాం గానికి తూట్లు పొడుస్తున్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపు నిచ్చారు. నూతన నగర కమిటటీ 15మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నగర అధ్యక్షులుగా శాకీర్, నగర కార్యదర్శిగా ఓబులేసు, ఉపాధ్య క్షులుగా స్టీఎన్ విజయ్, సహాయ కార్యదర్శులుగా శివకుమార్, పవన్, రహ్మ తుల్లా, సభ్యులు వెంకటేష్, బ్రహ్మం, దిలీప్, మహ్మద్, వినోద్ కుమార్, మరో ఇద్దరు కోఆప్షన్‌గా మొత్తం 15 మందితో నూతన నగర కమిటీని ఎన్నుకున్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్

– విలేకరుల సమావేశంలో ఏఎస్పీ ప్రేరణ కుమార్

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



హత్య కేసులో నిందితుడిని శని వారం అరెస్టు చేసినట్లు ఏఎస్పీ ప్రేరణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామంలో బాపనపల్లి ఆంజనేయులు మోటారు మెకానిక్‌గా పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. తన భార్య, ఇద్దరు పిల్లలుతో పాటు తన తండ్రి అయిన జంగమయ్యతో కలిసి టంగుటూరులో నివసిస్తున్నారు. అయితే ఆంజనేయులు మద్యానికి బానసై నిత్యం తన తండ్రితో ఆస్తి పంపకాలు చేయాలని గొడవ చేస్తుండడంతో జంగమయ్య తన కొడుకు ఈనెల 8వ తేదీన తలపై రోకలి బండతో కట్టి రక్త గాయాలు చేశాడు. చికిత్స పొందుతూ ఆంజ నేయులు 9వ తేదీ మృతి చెందాడని మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. నిందితుడు జంగమయ్యా ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి రోకలి బండను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ప్రొద్దుటూరు రూరల్ సీఐ మధుసూదన్‌గౌడ్, ముద్దాయి అరెస్టు చేయడంలో కృషి చేసినందుకు సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

## ఐసీడీఎప్ అధికారులు నిర్లక్ష్య ధోరణి విడనాడాలి : సీపీఐ

జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



2వ శనివారం సెలవు దినం కాక పోయినా జమ్మలమడుగు మండలం పెద్ద ముడియం మండలంలోని కొన్ని అంగన్ వాడీ కేంద్రాలు మూసి వేయడం చాలా దారుణమని సీపీఐ జిల్లా సమితి సభ్యులు ప్రసాద్ తెలిపారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రాల్లో వారు పరిశీలించారు. పిల్లల కు అందాల్సిన పౌష్టికాహారంలో చాలా అవినీతి జరుగుతోందన్నారు. 2వ శని వారం పని దినం అయినప్పటికీ వారు సెలవు తీసుకొని పిల్లలకందాల్సిన పౌష్టికా హారం అందించకుండా ఐసీడీఎస్ అధికారులతో కుమ్మక్కై విద్యార్థులకు అన్యా యం చేస్తున్నారన్నారు. ఐసీడీఎస్ కడప ప్రాజెక్టు డైరెక్టర్ సమస్యపై స్పందించి సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఎస్ఎఫ్ఐ నూతన పట్టణ కమిటీ

జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:



విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యా ర్థులందరూ చదువు కోసం పోరాడు అనే నినాదంతో విద్యార్థి నాయకులుగా ముందుకు రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్ స్థానిక ఎస్వీ జూనియర్ కాలేజీలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఇంకా సరిగ్గా అరకొర పాఠ్యపుస్తకాల కిట్లను అందించడం జరిగిందని దీంతో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. అనంతరం నూతన పట్టణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. పట్టణ అధ్యక్ష, కార్యదర్శిగా టి.సురేంద్ర, గురుప్రసాద్, సహాయ కార్య దర్శులు అబ్దుల్ మునాఫ్, ఎస్ఎం బాషా, ఇర్ఫాన్, శివ, మురళీ, ఎం.బాషా, ఉపాధ్యక్షులు సాయి యాదవ్, చైతన్యకుమార్, చిన్న నరసింహులు, సుధీర్, జాషువన్, కమిటీ సభ్యులు కైలాస్, సురేంద్ర, దినేష్, మస్తాన్, అరవింద్, మహ్మద్ గౌస్, రాఘవ, కాశయ్య, దిలీప్‌ను ఎన్నుకోవడం జరిగింది.

## ఉమ్మడి జిల్లాల మహాసభను జయప్రదం చేయండి

మదనపల్లె, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :

పట్టణంలో నేడు జరిగే ఉమ్మడి జిల్లాల మహాసభను జయప్రదం చేయాలని ఇండియన్ సొసైటిఫర్ కల్చరల్ కోఆపరేషన్ అండ్‌ఫ్రెండ్‌షిప్ జిల్లా కన్వీనర్ జివి.శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల ఇస్కఫ్ మహాసభలను జరుపుకొంటున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తుర్లా శ్రీధర్ హాజరవుతారన్నారు. అన్ని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రజల ఇబ్బందులకు ప్రభుత్వ వైఫల్యమే

### - మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి

**జమ్మలమడుగు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు, ముద్దనూరు రోడ్డులో గల పెన్నా నదిపై ఉండే వంతెన తెగిపోయి సంవత్సర కాలం గడుస్తున్నా దానిని నిర్మించడంలో అలసత్వం వహించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంబంధిత అధికారులపై మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జమ్మలమడుగు-ముద్దనూరు రహదారిలో ఉన్న పెన్నానది వద్ద నిర్మించిన తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో దానిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుంచి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్లను బెదిరిస్తూ ఇసుక అక్రమ రవాణా జరిపిస్తూ ఎమ్మెల్యే ఏమాత్రం ముందుకు సాగనివ్వడం లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు నిర్మాణం కేవలం 4 టీఎంసీల నీటి ప్రవాహానికే రోడ్డు కొట్టుకుపోవడం అన్యాయమన్నారు. ఈ రోడ్డు మార్గం కొట్టుకొనిపోవడం వల్ల దాదాపు 16 గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయయని కనీస అవసరాలకు జమ్మలమడుగు పట్టణానికి రావాలన్నా దాదాపు 4, 5 ఊర్లు తిరిగి పట్టణానికి రావాలల్సిన పరిస్థితి ఏర్పడిందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమనారెడ్డి, రాయల్ కిరణ్, బూసిరెడ్డి, గంగయ్య, కొట్టాపల్లె వెంకట శివారెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెచ్చులూడిన పాఠశాల భవనాలు

**ములకల చెరువు, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



మండలంలోని సోంపల్లె జడ్పీ హైస్కూల్ పైకప్పు పెచ్చులూడిన భవనాలతో దర్శనమిస్తోంది. ఈ పాఠశాల భవనాలు 20 ఏళ్ల క్రితం నిర్మించారు. అయితే పాఠశాల భవనాల్లో పై కప్పు పెచ్చులూడి మోల్డింగ్ కమ్మీ కనిపిస్తోంది. భారీ వర్షాలు కురిస్తే పాఠశాల భవనాలు తడుస్తున్నాయి. ఈ పాఠశాలల సుమారు 200మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఉపాధ్యాయులు పెచ్చులూడిన తరగతులలో విద్యా ర్థులకు పాఠ్యాంశాలు బోధిస్తున్నారు. అసలే వర్షాకాలం కావడంతో భవనం పైకప్పు ఎప్పుడు కింద పడుతుందోనని బిక్కు బిక్కు మంటూ పాఠాలు బోధిస్తు న్నారు. సంబంధిత అధికారులు స్పందించి త్వరగా మరమ్మతు పనులు చేపట్టా లని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## క్రీడారంగంలో రాష్ట్రానికి మంచిపేరు తేవాలి

**వేంపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**



క్రీడాకారులు క్రీడలతో రాష్ట్రానికి మంచిపేరు తేవాలని ఏపీఎండీసీ డైరెక్టరు ఇ.ఎస్.సల్మా అన్నారు. వేంపల్లెకు చెందిన పలువురు క్రీడాకారులు విజయవాడలో జరుగుతున్న సౌత్‌జోన్ పోటీలలో పాల్గొ న్నారు. వారి తిరుగు ప్రయాణానికి రైలు టికెట్లు ఖరారు కాలేదు. ఈ విషయం తెలుసుకున్న ఏపీఎండీసీ డైరెక్టరు ఇ.ఎస్.సల్మా క్రీడాకారులకు బస్సులో స్లీపర్ టికెట్లు బుక్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సౌత్‌జోన్‌లో పాల్గొని రాష్ట్రానికి, జిల్లాకు పతకాలతో తిరిగి రావాలని, ఎల్లప్పుడు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## ఘనంగా గణేషుని నిమజ్జనం

**వేంపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త :**



వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో ఇటీవల వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డిల ఆధ్వర్యంలో 11వ రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేంపల్లె మెయిన్‌రోడ్డు మీదుగా ఊరేగింపును అంగరంగ వైభ వంగా నిర్వహిస్తూ పాపఘ్ని నదిలో నిమజ్జనం చేశారు. ఊరేగింపులో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జై బోలో గణేష్ మహరాజ్‌కీ జై అంటూ విగ్రహాన్ని పాపఘ్నిలో నిమజ్జనం చేశారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం

### - సుగవాసి ప్రసాద్‌బాబు

**రాయచోటి టౌన్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



అన్నం పరబ్రహ్మ స్వరూపమని మాజీ టిటిడి పాలక మండలి సభ్యులు రాయచోటి టిడిపి నాయకులు ప్రసాద్ బాబు అన్నారు. శనివారం రాయ చోటి పట్టణం కొత్తపేట రామాపురం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. రామాపురం చౌడేశ్వరి ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఆయన హాజరై పూజలు చేశారు. అనంతరం ఆవుల ఆంజనేయులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## దానగుణశీలి చల్లా రాజగోపాల్

### సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు హరిహరప్రసాద్

**ప్రొద్దుటూరు సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**



పొద్దుటూరు పట్టణంలో గత ఐదు నెలలుగా పేద ప్రజలకు పాదకారులకు ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాలు కొనసాగిస్తున్న నిరాడంబరుడు సేవా తత్పరులు సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ అభినందనీయుడని సీమాంధ్ర సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు హరిహర ప్రసాద్ కొనియాడారు శనివారం స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సమీపంలో పెద్దమ్మ తల్లి గుడి దగ్గర పౌర్ణమి సందర్భంగా చల్లా రాజగోపాల్ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలోని బీసీలను ఏకం చేసి వారి హక్కుల పోరాటానికి నడుం కట్టారన్నారు ఎంతో సేవా గుణం కలిగి గత ఐదు నెలలుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్న చల్లా రాజగోపాల్ ను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు భగవంతుడు ఆయనకు ఆయురారోగ్య ఐశ్వర్యాలు శక్తిని కలగజేయాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు ప్రయాణికులు అన్నం పెట్టిన మహానుభావుడు చల్లా రాజగోపాల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చల్లారవి తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, రామచంద్ర రాజు రమణ వెంకట్ పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ మహిళలకు ఉచిత శిక్షణ

**కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

కడప నగరంలోని గ్లామ్ అండ్ గ్లో బ్యూటీ ట్రైనింగ్ అకాడమీ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ మహిళలకు ఫుల్ అడ్వాన్స్‌డ్ బ్యూటీసియన్ కోర్సు లందు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆ శిక్షణ అకాడమీ మేనేజర్ జిలానీ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచితంగా భోజన వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల వారు కడపలోని కోఆపరేటివ్ కాలనీ కళావతి ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఎస్‌బీఐ బ్యాంక్ పైన ఉన్న తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9095499870, 990894770 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

**ఒంటిమిట్టసెప్టెంబర్10ప్రభాతవార్త:**





స్థానిక కోదండరామాలయంలో శనివారం ఉదయం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు ఆలయంలో సీతా రాముల కల్యాణం నిర్వహిస్తారు. అందులో బాగంగా శనివారం ఉదయం కల్యాణం నిర్వహించారు. వేకువ జామునే మూల విరాట్‌లకు సుగంధ ద్రవ్యా లతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తు లను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు. మనోజ్‌కుమార్, రఘులు వేదమంత్రోచ్చారణ మధ్య కల్యాణ తంతును ప్రారంభించారు. 10 గంటలకు ఉత్సవ మూర్తులపై జిల కరా బెల్లం అమర్చారు. మాంగల్యాదారణ గావించారు. కల్యాణాన్ని విక్షించేందుకు పలు ప్రాంతాలనుంచి భక్తులకు ఆదిక సంఖ్యలో విచ్చేశారు. రెండవ శనివారం కావడంతో తిరుమల లడ్డులను విక్రయించారు. టిటిడి ఆదికారులు ఒంటిమిట్టకు 1000 లడ్డులను పంపారు. ఒక్కొక్క లడ్డు 50 రూపాయలు విక్రయించారు. ఈ కార్య క్రమంలో టిటిడి ఆదికారులు,

## ఘనంగా వినాయకుడి నిమజ్జనం వేడుకలు

**గాలివీడు, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో శనివారం వినాయక నిమజ్జనం కార్యక్రమాలు ఘనంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చక్కావాండ్లపల్లెలోని వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమంలో భక్తులు రంగురంగుల బాన సంచా పేలుస్తూ చక్క భజనలు, కోలాటాల నడుమ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస రాజు, టిడిపి నాయకులు, ఉత్సవకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## హత్యకేసులో నిందితులు అరెస్ట్

**రాయచోటి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



సుండుపల్లి మండలం చప్పిడివాళ్ల పల్లెలో ఈనెల 5వతేదీన మోహన్ నాయుడు ను హత్య చేసి పారిపోయిన నిందితులను శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు రాయచోటి డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. రాయచోటి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సుండుపల్లి పోలీసులు చురుగ్గా చేపట్టి మూడు రోజుల్లో నిందితులను అరెస్టు చేశారు. మోహన్‌నాయుడు తనకున్న మామిడితోట టెంకాయ తోటలో అప్పుడప్పుడు మద్యం సేవించి చుట్టుపక్కల ఇళ్ల వారిని బెదిరించడం జరిగేది. ఇతని అరాచకాలకు చరమగీతం పాడాలని నిందితులు భావించినట్లు ఆయన తెలిపారు. కత్తి నరేష్, కత్తి పెద్ద రెడ్డెప్ప, మొలకల నాగయ్యలు కలిసి పథకం ప్రకారం హత్య చేసినట్లు ఆయన తెలిపారు. నిందితులను గుండ్లపల్లి సమీపంలో అరెస్ట్ చేశామన్నారు.

## ఆటో నుంచి కిందపడి మహిళ మృతి

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



బి.కోడూరు మండలం కాసా నగరం దగ్గర ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందింది. మృతి చెందిన మహిళ నారాయణమ్మ (46). ఆమె ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం బురుజుపల్లి గ్రామ వాసి. నెల్లూరు జిల్లా రంతాబాద్ దర్గాకు వెళ్లి గిద్దలూరుకు తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ బి.కోడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘరానా మోసం

**పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



కలసపాడు బి.కోడూరు, పోరుమామిళ్ళ మండలాల్లో కుట్టు మిషన్లు ఇస్తామని లక్షల్లో ఆర్‌కెడివో ఛైర్మన్ రాధా కృష్ణ మోసం చేశారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లో వెళ్తే కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పి ఒక్కొక్క మహిళ దగ్గర 600 రూపాయల వసూలు చూస్తూ, ఒక కలసపాడు మండలంలో 11లక్షల రూపాయలు తీసుకొని కుట్టు మిషన్లు ఇస్తామని మభ్యపెట్టి మూడు సంవత్సరాలైన ఇంతవరకు కుట్టు మిషన్లు ఇవ్వలేదని మహిళలు శనివారం రోడ్డు ఎక్కారు. అనంతరం లబ్ధిదారు లను మోసగించిన వారి వాహనాలకు గాలి తీసి నిరసన తెలిపారు. ఇలా జిల్లా మొత్తం మీద కోటి 15 లక్షల రూపాయలు వసూలు చేసినట్టు మహిళలు తెలి పారు. గ్రూపులు ఏర్పరిచి మూడు మండలాలలో కలసపాడు, బి.కోడూరు, పోరుమామిళ్ళ మండలాలలో లక్షల్లో వసూలు చేసినట్టు ఆవేదన వ్యక్తం చేశారు.

## లక్ష్మీ నరసింహునికి ప్రత్యేక పూజలు

### - పాల్గొన్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దంపతులు

**చిన్నమండెం, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్య నది వద్దున వెలసిన మహిమాన్వితుడు మండెం రాయుడిగా పిలుసుకొనే లక్ష్మీనర సింహాస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకుడు మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డిసతీ సమేతంగా పాల్గొని స్వామివారికి అభిషేకాలు చేసి కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరిని చల్లంగా చూడు స్వామి అంటూ మొక్కుకొన్నారు. అనంతరం అర్చకులచే ఆశీర్వాదం తీసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు పూజారి ప్రసాదాలు పంచిపెట్టారు. మండల వాసులే కాక సమీప మండ లాల నుండి వచ్చిన భక్తులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొని తరించారు.

## కార్యకర్త జయరాం కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**సంబేపల్లి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన వైఎస్సార్ సిపి కార్యకర్త జయరాం గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. శనివారం జయరాం కుటుంబాన్ని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి గొర్ల ఉపేంద్రారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించారు. జయరాం మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబానికి అండగా ఉంటామని శ్రీకాంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు మోహన్, అంచల రామచంద్ర, వెంకట రమణనాయక్, వైఎస్సార్‌సిపి నాయకులు అమరనాథ రెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, చెరువుకింద పల్లె అమరనాధరెడ్డి, మోటకట్ల ప్రతాప్, డీలర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించండి

### - తహసీల్దారు పీరూమున్నీ

**ఓబులశారిపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలంలోని 22 పంచాయతీల్లో రెవెన్యూ పరమైన సమస్యలు ప్రజల నుంచి వచ్చిన వినతులను వారం రోజుల్లోపు పరిష్కరించి కార్యాలయాల చుట్టూ అధికారులు ప్రజలను తిప్పుకోకుండా పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దారు పీరూమున్నీ అన్నారు. సమస్యలు అర్జీ రూపంలో వచ్చినప్పుడు అవి పరిష్కారం అవుతాయా? లేక సమస్యలున్నాయా? పై అధికారులకు తెలిపి ఆ సమస్యలు పరిష్కరించాలా వంటి విషయాలను వచ్చిన అర్జీలను వెంటనే తమ దృష్టికి తీసుకొచ్చి వీఆర్వోలు, ఆర్ఐలు వాటి నివేదికలను తెలపాలన్నారు. ప్రజా సమస్యల పట్ల రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయకుండా సమస్యలతో వచ్చిన వారితో సానుకూలంగా స్పందించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. భూములకు సంబంధించిన మ్యుటేషన్, ఈ పాస్ బుక్కులు, భూమి కొలతలు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు సమస్యలను తమ దృష్టికి తెస్తే వాటి పరిస్కారమార్గాలు చూపుతామన్నారు. అధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, ఆర్ఐలు సదానంద, కె.రామమోహన్, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## సౌమ్యనాధుని దర్శించుకొన్న రెవెన్యూ అధికారి

**నందలూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**



నందలూరు మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీసౌమ్యనాథస్వామి ఆలయానికి అన్నమయ్య జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ కుటుంబంతో కలిసి తక్షణం స్వామివారికి దర్శనానికి రావడం జరిగింది. ఆయన రాక సందర్భంగా ఆలయ ఛైర్మన్ సౌమిత్రి చంద్రనాథ్ ప్రత్యేక స్వాగతం పలికారు. ఆయన సౌమ్యనాథస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ విశిష్టత గురించి తెలుసుకొన్నారు. ఆలయ ఛైర్మన్ స్వామివారి తీర్థ ప్రసాదాలు, శాలువాలతో ఆయన సన్మానించారు. అనంతరం మడల పరిసత్ అధ్యక్షులు, స్వామ్యనాథ స్వామి కమిటి గౌరవాధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డిలు జిల్లా రెవెన్యూ అధికారితో భేటీ అయ్యారు. నందలూరు మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా నందలూరు మండల కేంద్రంలోని ఆడపూరు పంచా యతి పరిధిలో ముకుందా మైన్స్‌వారు క్వారీకి అనుమతులు మంజూరు అయ్యాయని, పర్యటనలు చేశారని, గ్రామానికి అతి సమీపంలో క్వారీకి అనుమతులు ఎలా మంజూరు చేశారని ఎమ్మెల్యేకి, ఎంపికి తెలియకుండా జరగడం విచారకర మన్నారు. ఆ సంస్థకు లాయర్ ద్వారా నోటీసులు కూడ పంపామని, మీకు ఆ గ్రామస్థులు అర్జీలు ఇచ్చారని ఆయన తెలియజేశారు. క్వారీ ఏర్పాటు చేసే స్థలం దగ్గరలో రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల ఉందని, అక్కడ వచ్చే పొగ వల్ల విద్యార్థులు అనారోగ్యపాలవుతారని అన్నారు. గతంలో అదే ప్రదేశంలోనే మైన్స్ బ్లాస్టింగ్ చేయడం వల్ల ఆ శకలాలన్ని పాఠశాలలో పడేవని, ఆ శబ్దంతో విద్యార్థులు భయబ్రాంతులకు లోనయ్యేవారని ప్రిన్సిపల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని, ఆ గ్రామ ప్రజలు పలుమార్లు ఎంపిపిని కలిసి ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు ఇచ్చినప్పుడు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల తహశీల్దారు ఉదయ్‌శంకర్‌రాజు, డిప్యూటీ తహశీల్దారు మోహనకృష్ణ, మండల విఆర్ఒలు, మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి తమ వంతు సహాయం అందజేస్తాం

### - పెయ్యల ఈశ్వర్ యాదవ్

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల వసతిగృహం మరమ్మత్తులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని బుచ్చనపల్లె అంకాలమ్మ దేవాలయ నిర్వాహకులు పెయ్యల ఈశ్వర్ యాదవ్ అన్నారు. శనివారం అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్, కువైట్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కలకడ వాసులైన బంట్రోతు షేక్ న్యామత్ అలీ, తస్లీమా ల కుమారుడు షేక్ అదనాన్ మొదటి జన్మ దినోత్సవం పురస్కరించుకొని నిరాశ్రయుల వసతిగృహంలో ఉన్నటువంటి అనాధ వృద్ధులకు చీరెలు, పంచలు, టవళ్ళతో పాటు తినుబండారాలను అందజేసి పలువురు వృద్ధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన పెయ్యల ఈశ్వర్ యాదవ్, లోకా సమస్త అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి ఫౌండర్ మరియు జాతీయ ఛైర్మెన్ జి.పి.నరసింహులు, మంకు ఈశ్వర్ యాదవ్, అంకాల మల్లిఖార్జున యాదవ్, వల్లెపు శివప్రసాద్ లు మాట్లాడుతూ అనేక రకాలుగా ఆసరా కోల్పోయి అనాధలుగా మిగిలిన వృద్ధులకు చీరెలు, పంచలతో పాటు రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఆపదలో ఉన్నవారికి చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేస్తున్నామని వారు తెలియజేశారు. అనంతరం పెయ్యల ఈశ్వర్ యాదవ్ వృద్ధాశ్రమంలోని వృద్ధుల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. వృద్ధాశ్రమంలో మరమ్మత్తులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వసతిగృహ మేనేజర్ పిడతల రవి కుమార్‌తో అక్కడ మరమ్మత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**కమలాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కోగటం పంచాయతీలోని కంచన్నగారిపల్లె గ్రామంలో ఇల్లూరు చంద్ర ఓబుల్‌రెడ్డి కుటుంబ కలహాలతో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను తల్లిదండ్రుల నుంచి వేరు కాపురం 10 రోజుల క్రితం పెట్టాడు. ఇతనికి 6 నెలల క్రితం వేంపల్లె ప్రాంతానికి చెందిన యువతితో వివాహం జరిగింది. ఇతను టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికుల సమాచారం. ఈ విషయంపై అక్కడికి ఎస్సై కొండారెడ్డి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వినాయక నిమజ్జన యాత్రలో ఎమ్మెల్యే, యువ నాయకులు



**కమలాపురం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**

కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని గ్రామ చావిడి వద్ద వినాయక చవితి నిమజ్జన శోభాయాత్రలో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, యువ నాయకులు నరేన్ రామాంజులరెడ్డి పాల్గొన్నారు. శనివారం జరిగిన నిమజ్జన కార్యక్రమంలో పార్టీ నాయకులు, పెద్దఎత్తున భక్తులు పాల్గొని బ్యాండు వాయిద్యాలతో, బాణాసంచా పేలుళ్ల మధ్య వినాయక విగ్రహ నిమజ్జనం యాత్ర ఘనంగా అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా నాట్యమండలి కళాకారులతో డ్యాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే, యువనాయకులు పుత్తా కళాశాలల అధినేత రాజగోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆర్గనైజర్‌గా నీలం నరేంద్ర రాయల్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పైరేట్స్‌ను సందర్శించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**కడప వైద్య విభాగం, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



కడప నగరం ముత్యుంజయకుంట దేవాలయం ఎదురుగా ఉన్న పైరేట్స్ రెస్టారెంట్‌ను శనివారం జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ప్రభు, ప్రసాద్‌రెడ్డి, గణేష్‌కుమార్‌రెడ్డి, కడప నగర ప్రజలకు రుచి, శుచి, నాణ్యత, శుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి ఈ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారని తెలిపారు. ఇంటీరియల్ డెకరేషన్‌తో సరికొత్త హంగులతో కుటుంబ సమేతంగా కలిసి వచ్చి భుజించవచ్చన్నారు. యువత ఒకరి మీద ఆధారపడకుండా తమ సొంత కాళ్ల మీద నిలబడడమే కాకుండా పది మందికి జీవనోపాధి కల్పించడం గొప్ప విషయమన్నారు. మా రెస్టారెంట్‌లో వెజ్, నాన్ వెజ్ సంబంధించిన అన్ని రకాల వంటకాలు అందుబాటులో ఉన్నాయని రెస్టారెంట్ యాజమానులు తెలిపారు.

## జింకపిల్లను కాపాడిన యువకులు

**ఓబులశారిపల్లె, సెప్టెంబరు 10, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం అటవీ శివారు ప్రాంతంలో ఉన్న ఒక పంట పొలానికి తీసిన ముళ్ల కంచెకు తగులుకొని జింక పిల్ల ఉండడంతో కుక్కలు దాడి చేస్తున్న సమయంలో నూకనపల్లె గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ఆ జింక పిల్లలను కుక్కల దాడి నుంచి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి వారికి అప్పగించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆ జింక పిల్లలకు శస్త్ర చికిత్స చేయించి అడవిలోకి పంపినట్లు ఫారెస్టు అధికారులు తెలిపి జింక పిల్లను కాపాడిన వారికి అభినందనలు తెలిపినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇలాంటి మంచి పనులు చేసి మూగ జీవులను రక్షిస్తున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు.

## విద్యార్థిని అభినందించిన డా॥ కోటా సుమన్

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



ఉన్నత చదువులు చదివి బద్వేలు ప్రాంత ప్రజలకు వైద్యురాలిగా మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో కృషి చేయాలని సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డా॥ కోటా సుమన్, డా॥ వై.వి.సర స్వతి, గైనకాలజిస్ట్ డా॥ సముద్రాల పవిత్ర అన్నారు. శనివారం వెరైటీ షూ మార్ట్ కీ॥శే॥ సోమిశెట్టి రమేష్, సతీమణి భారతి ల కుమార్తె ఇందూజ నీట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని స్థానిక సంజీవని హాస్పిటల్‌కు ఆహ్వానించి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం డా॥ కోటా సుమన్, వై.వి. సరస్వతి, డా॥ పవిత్ర లు మాట్లాడుతూ సోమిశెట్టి ఇందూజ చిన్న వయసు నుండే విద్యలో రాణిస్తూ నీట్‌లో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు.కార్యక్రమంలో సోమిశెట్టి భాస్కర్, సోమిశెట్టి సాయి సాకేష్ మరియు సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరుపై ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### - అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :**



పట్టణంలోని కోట వీధిలో ఉన్న హాస్పిటల్‌ను సీమాంక్ హాస్పిటల్‌కు తరలించడంతో కోట వీధి ప్రాంతంలో ప్రజలు అత్యవసర సమయంలో వైద్య సేవలు పొందుటకు గాను అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపధ్యంలో కోటవీధిలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంజూరు చేయాలని అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్ పలు దఫాలుగా సంబంధించిన అధికారులు మరియు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అర్బన్ హెల్త్ సెంటర్‌ను మంజూరు చేయడం పట్ల ఆ ప్రాంత ప్రజల తరుపున ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు అడా ఛైర్మెన్ గురుమోహన్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బద్వేలు పట్టణంలోని అడా ఛైర్మెన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లోని కోట వీధిలో అర్బన్ హెల్త్ సెంటర్ మంజూరైందని, తద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే విధంగా 24 గంటల పాటు అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండేలా జీవో జారీ చేయడం సంతోషకరం అన్నారు. ఈ ప్రాంత ప్రజలందరు కూడా వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆటో బోల్తా - రాకపోకలకు అంతరాయం

**అట్లూరు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త**





మండలంలోని కడప-బద్వేలు ప్రధాన రహదారిలోని ఎస్.వెంకటాపురం వద్ద శనివారం సాయంత్రం గూడ్స్ సేల్స్ ఆటో అదుపు తప్పడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్.వెంకటాపురం వద్ద రోడ్డు మరమ్మత్తులు జరుగుతుండడంతో వాహనాలు దారి మళ్ళించేందుకు వీలులేకపోవడంతో ప్రయాణికులు గూడ్స్ ఆటోను పక్కకు తీసే వరకూ రాకపోకలకు ఆటంకం కలిగింది.

## కామన్ వెల్త్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ కాంస్య పతక విజేత బేబిరెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే

**రాయచోటి రూరల్, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**



కామన్ వెల్త్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ కాంస్య పథక విజేత రాయచోటి ఆణిముత్యం బేబిరెడ్డి అని వైఎస్సార్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కామన్ వెల్త్ ఫెన్సింగ్ చాంపియన్ షిప్ కాంస్య పథక విజేతకు చెన్నముక్కపల్లె సర్పంచ్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ లండన్‌లో జరిగిన పోటీలలో కాంస్య పథకం సాధించిన చెన్నముక్కపల్లె ముద్దుబిడ్డ బేబిరెడ్డిని క్రీడాకారులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. చెన్నముక్కపల్లె వాసులు హైకోర్టు న్యాయమూర్తిగా, ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి తదితర ఉన్నత స్థానాలలో పని చేస్తూ ఆ పదవులకే వన్నె తెచ్చారన్నారు. ఇప్పుడు చెన్నముక్కపల్లె పేరును బేబిరెడ్డి అంతర్జాతీయ స్థాయిలో తీసుకురావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి వెంకటేశ్వర రెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ మమత, ఎంపిటిసి రామచంద్రారెడ్డి, 12వ వార్డు వైఎస్సార్ సిపి నాయకుడు వెంకట్రామిరెడ్డి, జాఫర్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిబిపి జవాన్ రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటాం : - ఎమ్మెల్యే

**రాయచోటి, సెప్టెంబర్ 10ప్రభాతవార్త:**

కాశ్మీర్ బస్ ప్రమాదంలో మృతి చెందిన ఐటిబిపి జవాన్ దేవరింటి రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం రాయచోటిలోని వైఎస్సార్ సిపి కార్యాలయంలో శ్రీకాంత్‌రెడ్డిని సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామ నివాసి, జవాన్ రాజశేఖర్ సతీమణి కుటుంబ సభ్యులు కలిశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన ప్రయోజనాలు త్వరితగతిన మంజూరుపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాతో శ్రీకాంత్‌రెడ్డి ఫోన్ ద్వారా చర్చించారు. వారి వెంట మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.